TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

తెలంగాణ శాసనసభ

ఎడిటర్ పి. రాజేష్ తెలుగు దినపత్రిక

Published from Hyderabad, Rangareddy, Nalgonda, Mahabubnagar, Khammam | సంపుటి : 2 | సంచిక : 83 | పేజీలు : 8 | గురువారం 22 ఆగస్టు 2024 | వెల : 4/-

రిపోర్టర్లు కావలెను...

తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవం కలిగిన అభ్యర్థులు కావలెను..

తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక నెట్వర్క్ ఇంచార్జ్
పి.వెంకటేష్
9949360937,9100900931

## జిల్లాలోని చెరవుల సర్వేను
# త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ శశాంక**



**రంగారెడ్డిజిల్లా కలెక్టరేట్, శాసనసభ న్యూస్ ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లాలోని చెరువుల సర్వేలను త్వరగా పూర్తిచేయాలని సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో కలెక్టర్ శశాంక అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్ తో కలిసి ఆర్డీఓలు, ఇరిగేషన్ అధికారులు, హెచ్.ఎమ్.డి.ఏ నోడల్ అధికారులతో చెరవుల సర్వే పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 1075 చెరవులు ఉండగా 945 చెరువుల సర్వే పూర్తి చేయడం జరిగిందని ఇంకా 38 చెరువుల సర్వే చేయవలసిఉందని తెలిపారు. వారంలోగా చెరువుల సర్వే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రెవెన్యూ అధికారులు గ్రామ నాక్షాలను, ఫహానిలను తీసుకొని క్షేత్ర స్థాయిలో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించి ఎఫ్.టి.ఐలను, బఫర్లను గుర్తిస్తూ కడీలను, సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించే సమయంలో ఆయా చెరవులకు సంబంధించిన మ్యాపులను తీసుకొని వెళ్ళి పరిశీలించాలన్నారు. తొలుత క్షేత్ర స్థాయిలో మండల స్థాయి తహాశీల్దార్లు, ఇరిగేషన్ ఏ.ఈలు సంయుక్తంగా తమ పరిధిలోని చెరువులను పరిశీలించి డివిజన్ స్థాయికి నివేదికలు పంపలని, ఫైనల్ సర్వే నిర్వహించిన వెంటనే ఆయా చెరువుల నివేదికలను హెచ్.ఎమ్.డి.ఏ.కు పంపించాలన్నారు. ఎఫ్.టి.ఐలను, బఫర్లను గుర్తిస్తూ కడీలను ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని చెరువులు అక్రమణలకు, రియల్టర్ల కబ్జాలకు గురికాకుండా గట్టి నివారణ చర్యలు చేపట్టడంతోపాటు, ఎక్కడైన చెరువులు కబ్జాలకు గురువుతున్నట్లు సమాచారం అందితే వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్, ఆర్డీఓలు సూరజ్ కుమార్, అనంత రెడ్డి, వెంకట్ రెడ్డి, సాయిరాం, వేణుమాధవ్, ఇరిగేషన్ డీఈ నరేందర్ రెడ్డి, హెచ్.ఎమ్.డి.ఏ నోడల్ అధికారి రమాదేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కసరత్తు

- ఓటరు జాబితా తయారీకి షెడ్యూల్ విడుదల
- సెప్టెంబర్ 6న వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురణ
- జాబితాపై సెప్టెంబర్ 7 నుంచి 13 వరకు అభ్యంతరాల స్వీకరణ
- సెప్టెంబర్ 21న వార్డుల వారీగా తుది జాబితా ప్రచురణ

హైదరాబాద్

తెలంగాణలో పంచాయతీ ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఓటరు జాబితా తయారీకి రాష్ట్ర ఎన్నికల సంఘం బుధవారం షెడ్యూల్ విడుదల చేసింది. సెప్టెంబర్ 6న వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించనున్నారు. ఈ జాబితాపై సెప్టెంబర్ 7 నుంచి 13వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నారు. 9, 10 తేదీల్లో రాజకీయ పార్టీల నుంచి సూచనలు, సలహాలు స్వీకరిస్తారు. సెప్టెంబర్ 21న వార్డుల వారీగా తుది జాబితా ప్రచురించనున్నారు. ఈ మేరకు ఓటరు జాబితా తయారీపై ఈ నెల 29న కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనుంది.



## మహిళలపై నేరాల్లో చట్టసభ సభ్యులు

- 151 మంది ఎంపీలు, ఎమ్మెల్యేలపై మహిళా నేరారోపణ అభియోగాలు!
- 16 మందిపై అత్యాచార కేసులు
- అభ్యర్థులకు చెందిన 4,809 అఫిడవిట్‌లలో 4,693 మంది వివరాలను పరిశీలించిన ఏడీఆర్
- వెస్ట్ బెంగాల్‌లోనే అత్యధికం..

## ఎన్నికల హామీలకు
# కాంగ్రెస్ తూట్లు

- రైతు రుణమాఫీని రేవంత్ గందరగోళంగా మార్చేశారు
- కేసీఆర్ పాలనలాగే రేవంత్ రెడ్డి పాలన సాగుతోంది: కిషన్ రెడ్డి
- రుణమాఫీని సీఎం గందరగోళంగా మార్చివేశారని ఆగ్రహం
- దేవుళ్లపై ఒట్లు వేసి మరీ మాట తప్పారన్న కిషన్ రెడ్డి
- రాష్ట్రంలో కనీసం సగం మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదు



హైదరాబాద్

బీజేపీ సభ్యత్వ నమోదు ఉత్సవ్ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపట్టనుంది. దీనిలో భాగంగానే సికింద్రాబాద్ క్లాసిక్ గార్డెన్స్ లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీమతి విజయ రహత్కర్ హాజరవగా.. అభయ్ పాటిల్, చంద్రశేఖర్ తివారీ, ఎంపీలు లక్ష్మణ్, ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఒక్క గ్రామంలో కూడా పూర్తి రుణమాఫీ కాలేదని కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై సైతం కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కేసీఆర్ పద్ధతిలోనే ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి పాలన - మిగతా3లో



## భారత్ బంద్ సంపూర్ణం

- ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ క్రిమిలేయర్, సబ్ కేటగిరీలు చేయాలనే సుప్రీంకోర్టు ఉత్తర్వులపై మండిపడిన దళిత, గిరిజన సంఘాలు
- స్సీ, ఎస్టీ కులాలు, తెగలు అన్నీ సమానం కాదని సుప్రీం కోర్టు ఇటీవల తీర్పునిచ్చిన విషయం తెలిసిందే.
- భారత్ బంద్ ప్రభావం రాజస్థాన్‌లో తీవ్ర ప్రభావం..




## ప్రాసెస్ ఒకే.. ఫలితాలు ప్రకటించవద్దు

- హర్యానాలో ఉద్యోగ నియమాకాలపై ఈసీ ఆదేశాలు
- కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ ఫిర్యాదు మేరకు ఎన్నికల సంఘం ఈ ఆదేశాలు
- అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన ఎన్నికల నియమావళిని హర్యానా సర్కారు ఉల్లంఘిస్తుందని ఈసీకి ఫిర్యాదు



# ఆగండి... ఆగండి

- జన్వాడ ఫామ్ హౌస్ కూల్చివేత చేపట్టవద్దన్న హైకోర్ట్
- హైడ్రాకు హైకోర్టు ఆదేశం
- ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేయడం అభినందిస్తున్నాం
- కానీ హైడ్రా ఏర్పాటు, హైడ్రా కమిషనర్‌కు ఉన్న పరిధులు ఏమిటి

హైదరాబాద్

హైదరాబాద్‌లో హైడ్రా కూల్చివేతలపై హైకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. ప్రదీప్‌రెడ్డి అనే వ్యక్తి వేసిన పిటిషన్ విచారించిన హైకోర్టు రేపటి వరకు కూల్చివేతలు చేపట్టొద్దని చెప్పింది. హైడ్రా విధివిధానాలను ప్రశ్నించింది. అయితే జీవో నెంబర్ 111 ఈ హైడ్రా పరిధిలోకి రాదని అడ్వకేట్ జనరల్ కోర్టుకు చెప్పారు. జన్వాడ ఫామ్‌హౌస్ కూల్చొద్దని వేసిన పిటిషన్ విచారించిన న్యాయస్థానం కీలక సూచనలు చేసింది. జన్వాడ ఫామ్‌హౌస్ కూల్చివేతను రేపటి (గురువారం) వరకు చేపట్టవద్దని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. జన్వాడ ఫాంహౌస్ ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉండడంతో తమ కట్టడాలను హైడ్రా కూల్చే అవకాశం ఉందని ముందస్తుగా హైకోర్టులో పిటిషన్ దాఖలు అయ్యింది. జన్వాడ ఫాంహౌస్‌ను కూల్చవద్దంటూ బీఆర్ఎస్ నేత ప్రవీణ్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. హైడ్రా కూల్చకుండా స్టే ఇవ్వాలని - మిగతా3లో

# భారత్ బంద్ సంపూర్ణం

**న్యూఢిల్లీ :** అణగారిన వర్గాలకు బలమైన ప్రాతినిథ్యం కల్పించాలనే డిమాండ్‌తో దళిత, గిరిజన సంఘాలు బుధవారం భారత్ బంద్‌కు పిలుపునిచ్చాయి. నేషనల్ కాన్ఫిడరేషన్ ఆఫ్ దళిత్ అండ్ ట్రైబల్ ఆర్గనైజేషన్స్ తన డిమాండ్ల జాబితాను కూడా విడుదల చేసింది. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ క్రిమిలేయర్, సబ్ కేటగిరీలు చేయాలనే సుప్రీం కోర్టు ఉత్తర్వులపై దళిత, గిరిజన సంఘాలు మండిపడ్డాయి. బుధవారం భారత్ బంద్ నిర్వహిస్తున్నాయి. సుప్రీం తీర్పునకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ఈ బంద్ కు పెద్ద ఎత్తున సంఘాలు మద్దతు తెలిపాయి. ఎస్సీ, ఎస్టీ కులాలు, తెగలు అన్నీ సమానం కాదని సుప్రీం కోర్టు ఇటీవల తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. వీటిలో చాలా కులాలు ఇంకా వెనుకబడి ఉన్నాయని పేర్కొంది. ఉదాహరణగా పలు వర్గాలను ప్రస్తావించింది. ఎస్సీ వర్గానికి చెందిన రెండు కులాలు మిగతా వారికంటే తీవ్రస్థాయిలో వెనుకబడి ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తు చేసింది. అయితే సుప్రీం నిర్ణయం సమ్మతం కాదంటూ పలు దళిత, గిరిజన సంఘాలు ఆందోళనకు శ్రీకారం చుట్టాయి. ఇందులో భాగంగా భారత్ బంద్ కు పిలుపునిచ్చాయి.



**రాజస్థాన్ లో తీవ్ర ప్రభావం..**

భారత్ బంద్ ప్రభావం రాజస్థాన్ పై కనిపిస్తున్నది. దళిత, గిరిజన సంఘాల నేతలు రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారు. జోధ్ పూర్ లో కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. జోధ్ పూర్ డీసీపీ అలోక్ శ్రీవాస్తవ స్పందిస్తూ బంద్ ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మరోవైపు యూపీలోనూ బంద్ ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్నది. రిజర్వేషన్ బచావో సంఘర్షణ సమితి ఇచ్చిన పిలుపునకు అన్ని సంఘాలు మద్దతు తెలిపాయి. బంద్ నేపథ్యంలో అన్ని రాష్ట్రాల్లో అదనపు బలగాలను మోహరించారు. రాజస్థాన్ డీజీపీ మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో సహకరించాలని బంద్ కు పిలుపునిచ్చిన సంఘాలను కోరినట్లు చెప్పారు.

**అసలేం జరిగిందంటే..**

ఎస్సీ, ఎస్టీ లను సబ్ కేటగిరీలుగా విభజించడానికి రాష్ట్రాలకు అధికారం ఇస్తూ ఆగస్టు 1 సుప్రీం కోర్టు విస్తృత రాజ్యాంగ ధర్మాసనం తీర్పునిచ్చింది. అవసరమైన వారికి రిజర్వేషన్ల ప్రాధాన్యత ఇవ్వాలి అని ధర్మాసనం తన తీర్పులో పేర్కొంది. కాగా, ఈ తీర్పును పలు సంఘాలు తప్పుబడుతున్నాయి. ఈ క్రమంలోనే భారత్ బంద్ కు పిలుపునిచ్చాయి. ఇక బంద్ నేపథ్యంలోఅన్ని చోట్ల అధికారులు, పోలీసులు అప్రమత్తమయ్యారు. పలు రాష్ట్రాల్లో రైల్ రోకో నిర్వహించగా, రైళ్లు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. బంద్ కు భీమ్ ఆర్మీతో పాటు, బీఎస్పీ అధ్యక్షురాలు మాయావతి మద్దతు తెలిపారు. పలు ప్రాంతాల్లో దళిత, గిరిజన నేతలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ప్రభుత్వాలు తమ ఆందోళనలను అడ్డుకోవాలని చూడడం సరికాదని మండిపడ్డారు. ఇక రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ బంద్ కొనసాగుతున్నది. సుప్రీం తీర్పును సవాల్ చేస్తూ నిర్వహిస్తున్న ఈ బంద్ కు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ సంఘాలు పాల్గొన్నాయి. వ్యాపార, వాణిజ్య సంఘాలు, విద్యాసంస్థలు మూతపడ్డాయి. బస్సులు కూడా తిరగడం లేదు. ఆర్టీసీ బస్సులను పలువురు నేతలు అడ్డుకోవడం కనిపించింది. ముందస్తు హెచ్చరికల నేపథ్యంలో అదనపు బలగాలను పోలీస్ శాఖ సిద్ధం చేసింది.

## మహిళలపై నేరాల్లో చట్టసభ సభ్యులు



**ఢిల్లీ:** కోల్‌కతా ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. సామాన్యులే కాదు.. మనం ఎన్నుకుని చట్టసభలకు పంపించిన అనేక మంది ప్రజాప్రతినిధులపై కూడా లైంగిక ఆరోపణలు, మహిళలపై దౌర్జన్యాల కేసులు ఉన్నాయి. అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ సంస్థ సదరు ప్రజాప్రతినిధులపై సర్వే నిర్వహించింది. 2019 – 24 మధ్య కాలంలో దేశవ్యాప్తంగా ఉన్న సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, బరిలో నిలిచిన అభ్యర్థులకు చెందిన 4,809 అఫిడవిట్‌లలో 4,693 మంది వివరాల్ని ఏడీఆర్ పరిశీలించింది. ఇందులో151 మంది సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎన్నికల అఫిడవిట్‌లలో మహిళలపై నేరాలకు సంబంధించి తమపై ఉన్న కేసులను వెల్లడించారు.

**వెస్ట్ బెంగాల్‌లోనే అత్యధికం..**

కోల్‌కతా కేసుతో ఒక్కసారిగా పశ్చిమ బెంగాల్‌లోని మమతా బెనర్జీ ప్రభుత్వం చర్చల్లో నిలిచింది. ప్రజాప్రతినిధుల అఫిడవిట్ల ప్రకారం.. పశ్చిమ బెంగాల్‌లోనే అత్యధిక శాసనసభ్యులు నేరారోపణలు(మహిళలపై) ఎదుర్కోవడం సంచలనం సృష్టిస్తోంది. 151లో 16 మంది ఎంపీలు, 135 మంది పలు రాష్ట్రాల్లో శాసనసభ సభ్యులుగా ఉన్నారు. మహిళలపై నేరాలకు పాల్పడిన వారిలో 25 మంది సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ తరహా ఆరోపణలు, కేసుల్లో పశ్చిమ బెంగాల్ అగ్రస్థానంలో ఉంది. ఒడిశా 17 మందితో స్థానంలో నిలిచింది. దేశవ్యాప్తంగా అత్యాచారానికి సంబంధించిన కేసుల్లో 16 మంది ప్రజాప్రతినిధులపై కేసులు నమోదయ్యాయి. వీరిలో ఇద్దరు ఎంపీలు, 14 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. నేరం రుజువైతే వీరికి 10 ఏళ్ల జైలు శిక్ష లేదా జీవిత ఖైదు పడే అవకాశం ఉంది. కొందరిపై పదుల సంఖ్యలో కేసులు ఉండటం గమనార్హం.

**అత్యధిక నేరస్థులు ఆ పార్టీలోనే..**

అయితే నేరస్థులకు ఎన్నికల్లో టికెట్లు ఇవ్వడం సమాజంలో తప్పుడు సంకేతాలు వెళ్లేలా చేస్తుందని ఏడీఆర్ పేర్కొంది. ఎంపీలు, ఎమ్మెల్యేలపై ఉన్న కోర్టు కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, పోలీసులు నిష్పాక్షికంగా దర్యాప్తు చేయాలని ఏడీఆర్ సూచించింది. నేరారోపణలు ఎదుర్కొంటున్న అభ్యర్థులను ఎన్నుకోవద్దని ఓటర్లను కోరింది.

## భర్త వీర్యాన్ని భద్రపరచుకోవచ్చు: హైకోర్టు




**తిరువనంతపురం:** భర్త వీర్యాన్ని భవిష్యత్తు అవసరాల కోసం భద్రపరుచుకోవచ్చని కేరళ హైకోర్టు ఓ కేసు విచారణ సందర్భంగా తీర్పునిచ్చింది. చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న ఓ భార్య అభ్యర్థన మేరకు కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. కేసు పూర్వాపరాల్లోకి వెళ్తే.. కేరళలో దంపతులు నివసిస్తున్నాయి. అయితే కొన్ని రోజుల క్రితం భర్త తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. భర్త ఆరోగ్యంపట్ల కలత చెందిన భార్య.. సంతానానికీ నోచుకోలేదని బాధపడేది. ఈ క్రమంలో భర్త ఆరోగ్యం మరింత క్షీణించసాగింది. భర్త ప్రస్తుం ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న తన భర్త నుంచి సంతానాన్ని పొందేందుకు ఆయన వీర్య కణాలు భద్రపరచాలని ఆమె నిర్ణయించుకుంది. అయితే దానికి న్యాయస్థానం అనుమతి తప్పనిసరి అని తెలియడంతో కోర్టులో పిటిషన్ వేసింది. భార్య పిటిషన్‌పై విచారించిన న్యాయస్థానం బుధవారం తీర్పు వెలువరించింది.

**భార్య వినతి..**

కేసు విచారణ సందర్భంగా భార్య మాట్లాడుతూ.. తన భర్త పరిస్థితి విషమించడంతో ప్రస్తుతం ఆయన స్పృహలో లేరని అందుకే రాతపూర్వక సమ్మతి తీసుకురాలేదని కోర్టుకి తెలిపింది. తనకు ఇప్పటివరకు సంతానం కలగలేదని.. భవిష్యత్తులోనైనా పొందేందుకు తన భర్త వీర్యాన్ని భద్రపరచడానికి అనుమతించాలని కోర్టును కోరింది. చావుబతుకుల మధ్య ఆయన కొట్టుమిట్టాడుతున్నాడని.. ఆలస్యం చేస్తే పరిస్థితి మరింత దిగజారి అతను మరణించే ప్రమాదముందని.. వెంటనే న్యాయం చేయాలని కోర్టు ఎదుట ఆవేదన వ్యక్తం చేసింది. ఆమె పిటిషన్‌పై విచారించిన జస్టిస్ వి.జి.అరుణ్‌తో కూడిన ధర్మాసనం సానుకూల తీర్పు వెలువరించింది. భర్త నుంచి వీర్యం సేకరించి, భద్రపరచడానికి వైద్యులకు అనుమతించింది. అయితే వీర్యం సేకరణ మినహా వేరే ఏదీ చేయవద్దని వైద్యులకు సూచించింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 9కి వాయిదా వేసింది.

# విదేశీ పర్యటనకు ప్రధాని మోదీ..




ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనకు సిద్ధమవుతున్నారు. పోలాండ్, ఉక్రెయిన్ దేశాల్లో పర్యటించనున్నారు. బుధ, గురువారాల్లో పోలాండ్‌లో ప్రధాని బస చేయనున్నారు. భారత్, పోలాండ్ మధ్య దౌత్య సంబంధాలకు 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రధాని ఈ పర్యటనకు వెళుతున్నారు. మధ్య ఐరోపాలో భారత్ కు కీలక ఆర్థిక భాగస్వామిగా పోలాండ్ ఉంది. ఇరు దేశాల భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు పోలాండ్ అధ్యక్షుడు, ప్రధానులతో మోదీ సమావేశం కాబోతున్నారు. అనంతరం పోలాండ్‌లో ఉన్న ప్రవాస భారతీయులను ప్రధాని కలవబోతున్నారు. వారితో కలిసి ఓ సమావేశంలో పాల్గొనబోతున్నారు. కాగా, భారత ప్రధాని పోలాండ్‌లో పర్యటిస్తుండడం గత 45 ఏళ్లలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు, స్వేచ్ఛా వాణిజ్యం గురించి చర్చలు జరగబోతున్నట్టు తెలుస్తోంది. రెండు రోజుల పోలాండ్ పర్యటన అనంతరం 23వ తేదీన మోదీ ఉక్రెయిన్ వెళ్లబోతున్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్స్కీ ఆహ్వానం మేరకు ప్రధాని అక్కడకు వెళ్లనున్నారు. ఉక్రెయిన్‌లో పర్యటిస్తున్న తొలి భారత ప్రధాని మోదీ కావడం గమనార్హం. భారత్– ఉక్రెయిన్ ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేసే దిశగా ప్రధాని పర్యటన ఉండబోతోంది. రెండేళ్లుగా కొనసాగుతున్న ఉక్రెయిన్ వివాదానికి శాంతియుత పరిష్కారంపై ఆలోచనలు పంచుకునే అవకాశం కోసం తాను ఎదురుచూస్తున్నానని ఈ సందర్భంగా ప్రధాని పేర్కొన్నారు. ఉక్రెయిన్ లో శాంతి, స్థిరత్వం త్వరగా తిరిగి రావాలని ఆశించారు. తన విదేశీ పర్యటన రెండు దేశాలతో విస్తృతమైన పరిచయాలకు ఉపయోగపడుతుందని, రాబోయే సంవత్సరాల్లో బలమైన మరింత శక్తివంతమైన సంబంధాలు నెలకొల్పడానికి సహాయపడుతుందని విశ్వసిస్తున్నా అని ప్రధాని ఓ ప్రకటన విడుదల చేశారు.

## ప్రాసెస్ ఒకే.. ఫలితాలు ప్రకటించవద్దు




హర్యానా లో ఉద్యోగ నియామకాల కోసం కొనసాగుతున్న ప్రక్రియకు సంబంధించిన ఫలితాలను ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎట్టి పరిస్థితుల్లో ప్రకటించవద్దని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. అయితే నియామక ప్రాసెస్‌ను మాత్రం కొనసాగించవచ్చని పేర్కొంది. కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ ఫిర్యాదు మేరకు ఎన్నికల సంఘం ఈ ఆదేశాలు ఇచ్చింది. హర్యానాలో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైందని, అయినా ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ హర్యానా సర్కారు ఉద్యోగ నియామకాలు చేపడుతోందని జైరామ్ రమేశ్ ఈసీకి ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం హర్యానాలో పోలీస్ డిపార్టుమెంట్ ద్వారా 5,600 కానిస్టేబుల్ ఉద్యోగాలు, హర్యానా స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ ద్వారా 76 టీజీటీ, పీటీఐ ఉద్యోగాలు, హర్యానా పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా వివిధ విభాగాల్లో ఖాళీలను భర్తీ చేసేందుకు నియామక ప్రక్రియ కొనసాగుతున్నది. అయితే ఆయా ఉద్యోగాల నియామకం కోసం ప్రక్రియను కొనసాగించడం ఎన్నికల నియమావళి ఉల్లంఘన కిందకు రాదని, అయితే ఫలితాలు ప్రకటించడం మాత్రం ఎన్నికల నియమావళి ఉల్లంఘన అవుతుందని, కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఉద్యోగ నియామక ఫలితాలను ప్రకటించవద్దని ఈసీ ఆదేశించింది.

# వారంలో రోజుల్లో కొత్త పార్టీ..



**రాంచీ:** వారం రోజుల్లో కొత్త పార్టీ ఏర్పాటు చేయనున్నట్లు జార?ండ్ మాజీ సీఎం చంపై సోరెన్ తెలిపారు. అలాగే కలిసి వచ్చే వారితో పొత్తు పెట్టుకుంటానని చెప్పారు. ఉన్నట్టుండి ఢిల్లీకి వెళ్లిన ఆయన బీజేపీలో చేరుతారంటూ ఊహాగానాలు వచ్చాయి. అయితే తన భవిష్యత్తు రాజకీయ ప్రణాళిక గురించి చంపై సోరెన్ బుధవారం స్పష్టత ఇచ్చారు. కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. 'మూడు అవకాశాల గురించి నేను ప్రస్తావించా. పదవీ విరమణ, కొత్త పార్టీ లేదా వేరే పార్టీలో చేరిక. నేను పదవీ విరమణ చేయను. కొత్త పార్టీని బలోపేతం చేస్తా. మంచి స్నేహితుడిని కలిస్తే వారితో కలిసి ముందుకు సాగుతా' అని అన్నారు. కాగా, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కొత్త పార్టీని స్థాపించడానికి ఎక్కువ సమయం లేదన్న మీడియా ప్రశ్నకు చంపై సోరెన్ సమాధానం ఇచ్చారు. అది మీ సమస్య కాదని అన్నారు. 'ఒక రోజులో 30,000 నుంచి 40,000 మంది కార్యకర్తలు చేరుకోగలరు. కొత్త (రాజకీయ) పార్టీని ఏర్పాటు చేయడంలో నాకు ఏ సమస్య ఉంటుంది. వారంలోగా పార్టీని ఏర్పాటు చేస్తా' అని అన్నారు. మరోవైపు తన రాజకీయ జీవితంలో ఎక్కువ భాగం అంకితం చేసిన జార?ండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) లో తీవ్ర అవమానాలు ఎదుర్కొన్నానని చంపై సోరెన్ ఆరోపించారు. సీఎంగా తన ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను తనకు చెప్పకుండా రద్దు చేయడం చాలా అంసతృప్తిని కలిగించిందని చెప్పారు. తనకు అధికారంపై అత్యాశ లేదని, అందుకే ఆత్మగౌరవం దెబ్బతినే వరకు మౌనంగా ఉన్నానని అన్నారు. అయితే చాలా అవమానాల తరువాత ప్రత్యామ్నాయ మార్గం కోసం వెతకవలసి వచ్చిందని తెలిపారు. 'ఈ రోజు నుంచి నా జీవితంలో కొత్త అధ్యాయం ప్రారంభమవుతుంది' అని అన్నారు.

## వేదిక మీద పావురం ఎగరలేదు..

## చర్యలు తీసుకోండి.. కలెక్టర్‌కు ఎస్పీ లేఖ..!



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించే అధికారిక కార్యక్రమాల్లో పావురాలను ఎగురేవేసి శ్రీకారం చుట్టడం అనేది ఎప్పట్నుంచో వస్తున్న ఆనవాయితీ. స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, శాంతికి ప్రతీకగా భావించి అధికారులు, ఇతర ముఖ్య నేతలు వేదిక పై నుంచి పావురాలను ఎగురవేస్తుంటారు. ఛత్తీస్‌గఢ్‌లో కూడా అందుకు అనుగుణంగానే ఏర్పాట్లు చేశారు. అయితే ఆ ఏర్పాట్లు చేసిన వారిపై జిల్లా ఎస్పీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు ఛత్తీస్‌గఢ్‌లోని ముంగేళి జిల్లాలో ఆగస్టు 15వ తేదీన పంద్రాగస్టు వేదికలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ దేవ్, ఎస్పీ శంకర్ జైస్వాల్ పాల్గొన్న ఆ కార్యక్రమానికి మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే పన్నాలాల్ మొహ్లే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముగ్గురూ వేదిక మీదకు వెళ్లి పావురాలను ఎగురవేశారు. అయితే కలెక్టర్, ఎమ్మెల్యే ఎగురవేసిన పావురాలు పైకి ఎగిరిపోయాయి. కానీ, ఎస్పీ ఎగురవేసిన పావురం పైకి ఎగరకుండా కింద పడిపోయింది. ఆ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఆ వీడియో చూసిన చాలా మంది ఆ ఘటనను పంచాయత్–3– వెబ్ సిరీస్‌తో పోలుస్తున్నారు. ఆ వెబ్ సిరీస్‌లో కూడా అలాంటి సీన్ ఉందంటూ నెటిజన్లు కామెంట్లు చేశారు. ఈ ఘటనపై ఎస్పీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్‌కు లేఖ రాశారు. అనారోగ్యంతో ఉన్న పావురాన్ని తీసుకురావడం వల్లే ఇలా జరిగిందని, జిల్లా స్థాయి కార్యక్రమానికి అలాంటి పావురం తీసుకురావడం తప్పని ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కర్నాటక గవర్నర్ వివక్ష : సిద్ధరామయ్య ఫైర్



ముడా స్కామ్ కేసులో తనపై ప్రాసిక్యూషన్‌కు తక్షణమే ఆమోదం తెలిపిన గవర్నర్ వివక్ష ప్రదర్శించారని కర్నాటక సీఎం సిద్ధరామయ్య ఆరోపించారు. మైనింగ్ కేసులో కేంద్ర మంత్రి, మాజీ సీఎం హెచ్‌డీ కుమారస్వామి విచారణకు అనుమతించడంలో మాత్రం జాప్యం చేస్తున్నారని ఇది వివక్ష కాక మరేమిటని సీఎం ప్రశ్నించారు. సిద్ధరామయ్య బుధవారం కొప్పోల్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. తనపై ఎలాంటి దర్యాప్తు నివేదికను పరిగణనలోకి తీసుకోకుండానే గవర్నర్ సత్వరమే తన ప్రాసిక్యూషన్‌కు అనమతించారని. ఇది గవర్నర్ వివక్ష ధోరణి కాదా అని సీఎం నిలదీశారు. కాగా, కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పాలక, విపక్షాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొందని కేంద్ర మంత్రి, జేడీఎస్ నేత హెచ్‌డీ కుమారస్వామి ఆందోళన వ్యక్తం చేశారు. బెంగళూర్‌లోని జేడీఎస్ కార్యాలయంలో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో మంత్రి పలు వ్యాఖ్యలు చేశారు. సిద్ధరామయ్య ప్రభుత్వ వైఫల్యాలు, తప్పిదాల గురించి తాను మాట్లాడితే 2007 మైనింగ్ కేసులో తన ప్రాసిక్యూషన్‌కు అనుమతించాలని ప్రభుత్వం గవర్నర్‌ను కోరుతున్నదని వ్యాఖ్యానించారు. మరోవైపు కర్నాటక గవర్నర్‌ను కాంగ్రెస్ నేతలు అవమానిస్తున్నారని కాషాయ నేతలు చేస్తున్న విమర్శలపై కర్నాటక సీఎం సిద్ధరామయ్య స్పందించారు. గవర్నర్ తీరును ప్రశ్నిస్తే అవమానించినట్టా అని ఆయన ప్రశ్నించారు.

# ఎన్నికల హామీలకు కాంగ్రెస్ తూట్లు

-మొదటిపేజీ తరువాయి

సాగిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల హామీలకు సీఎం రేవంత్ రెడ్డి తూట్లు పొడుస్తున్నారన్నారు. రైతు రుణమాఫీని రేవంత్ రెడ్డి గందరగోళంగా మార్చారని కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు. దేవుళ్ళపై ఒట్లు వేసిన సీరేవంత్ రెడ్డి మాట తప్పారని విమర్శించారు. రాష్ట్రంలో 50 శాతం రుణమాఫీ కూడా పూర్తి కాలేదని కిషన్ రెడ్డి తెలిపారు. రుణమాఫీపై పూర్తి వివరాలను ప్రజలు ముందు ప్రభుత్వం ఉంచాలన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై ప్రజా ఉద్యమాలకు సిద్ధం అవుతున్నామన్నారు. బీజేపీ.. వ్యక్తులు, కుటుంబాల కోసం నడిచే పార్టీ కాదని.. పండుగ వాతావరణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి రావటమే బీజేపీ లక్ష్యమన్నారు.

రాష్ట్రంలో కనీసం సగం మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదన్నారు. రుణమాఫీకి సంబంధించిన పూర్తి వివరాలను ప్రభుత్వం ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. ఆరు



గ్యారెంటీలతో ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేసే వరకు ప్రజలతో కలిసి ఉద్యమిస్తామన్నారు.

వ్యక్తులు, కుటుంబాల కోసం నడిచే పార్టీ బీజేపీ కాదన్నారు. బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావడమే తమ లక్ష్యమన్నారు. బీజేపీ అధికారంలోకి రావాలని ప్రజలే కోరుకుంటున్నట్లు చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ ముక్తి దివస్‌గా ఘనంగా నిర్వహిస్తామన్నారు. పార్లమెంట్ ఎన్నికల స్ఫూర్తితో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కుటుంబాల కోసం అవీనితికి పాల్పడుతున్న పార్టీలను తరిమి కొట్టాలన్నారు. బీజేపీ అధికారికంలోకి రావాలని ప్రజలే కోరుకుంటున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ ముక్తి దివస్ ను ఘనంగా నిర్వహిస్తామని కిషన్ రెడ్డి వెల్లడించారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల స్ఫూర్తితో సభ్యత నమోదులో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కుటుంబాల కోసం అవినీతికి పాల్పడుతున్న పార్టీలను తరిమికొడతామన్నారు. చైనా కమ్యూనిస్టు పార్టీని మించిన ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. పార్టీ సభ్యత్వ నమోదును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు.

# టూరిజం ప్లేస్‌గా నేలకొండపల్లి అభివృద్దే లక్ష్యం

**ఖమ్మం :** జిల్లాలోని నేలకొండపల్లి మండల కేంద్రంలోని భక్త రామదాస ధ్యాన మందిర ఆడిటోరియాన్ని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బుధవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. భక్తరామదాసు ఇక్కడే జన్మించారని.. ఆయన జన్మస్థలాన్ని యావత్ ప్రపంచానికి తెలియజేయాలని అన్నారు. ఆడిటోరియం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మూడు కోట్ల రూపాయలతో ఆడిటోరియం నిర్మాణం చేసినట్లు చెప్పారు. ఇక్కడ ప్రశాంతత కనిపిస్తుందని.. బౌద్ధ స్థూపాన్ని పరిశీలించామన్నారు. ప్రపంచంలో మూడో అత్యంత పెద్ద బౌద్ధ స్తూపం నేలకొండపల్లిలో ఉందని తెలిపారు. నేలకొండపల్లిని టూరిజం



ప్లేస్‌గా అభివృద్ధి చేయాలన్నదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

ప్రజలకు భక్తరామదాసు గురించి తెలియజేలన్నదే ఇక్కడి వారి లక్ష్యమన్నారు. ధ్యాన మందిరం ఎలా అభివృద్ధి చేయాలో నిపుణులతో చర్చిస్తామన్నారు. భక్తరామదాసు ప్రజల శ్రేయస్సు కోసం పని చేశారన్నారు. మార్పు రావాలని తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నామన్నారు. శ్రీరామచంద్రునికి ఆలయం కట్టేందుకు భక్తరామదాసు ఎన్ని ఇబ్బందులు పడ్డారో తెలుసన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఇందిరమ్మ రాజ్యం పేదోళ్ల రాజ్యమని అన్నారు. భక్తరామదాసు ఈ ప్రభుత్వానికి ఆదర్శమని చెప్పుకొచ్చారు. ప్రజలకు చెప్పిన ప్రతి మాటను నెరవేరుస్తామని... అభివృద్ధి సంక్షేమం రెండూ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

# అమాయకుడిలా కేటీఆర్ ఫోజులు, బండి సంజయ్ నిప్పులు

**హైదరాబాద్:** భారతీయ జనతా పార్టీలో చేరికలకు సంబంధించి కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ సిద్ధాంతాలు నచ్చి, ఎవరొచ్చినా సరే స్వాగతిస్తామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి హరీశ్ రావు, మిగతా నేతలు ఎవరొచ్చినా సరేనని అన్నారు. హరీశ్ రావు పార్టీ మార్పు గురించి గత కొంతకాలంగా చర్చ జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి పేరును బండి సంజయ్ ప్రస్తావించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

**కేటీఆర్‌పై విమర్శలు**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై బండి సంజయ్ విమర్శలు చేశారు. ఆయన ఒక్కడే అమాయకుడు అనేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. జన్వాడ ఫామ్ హౌస్ కేటీఆర్‌ది కాకుంటే గతంలో రేవంత్ రెడ్డిపై ఎందుకు కేసు నమోదు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ సమయంలో ఫామ్ హౌస్ సొంతం.. ఇప్పుడు లీజు తీసుకున్నారా అని నిలదీశారు. అక్రమంగా నిర్మించిన ఫామ్ హౌస్‌ల కూల్చివేతను సమర్థించారు. గజాల్లో కట్టిన ఇళ్లను హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్) అధికారులు కూల్చివేస్తున్నారని తెలిపారు. భారీ భవన యజమానులపై చర్యలు తీసుకోవాలని





సూచించారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రా కలెక్షన్ల కోసమేనని బండి సంజయ్ ఆరోపించారు. మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల కోసం డబ్బులు పంపాలని సీఎం రేవంత్ రెడ్డికి హైకమాండ్ టార్గెట్ విధించిందని సంచలన ఆరోపణలు చేశారు. ఆ క్రమంలో హైడ్రా ఆవిర్భవించిందని గుర్తుచేశారు.

**ఎందుకు దూరం..**

రాజ్యసభ ఎన్నికల్లో పోటీకి బీఆర్ఎస్ పార్టీ ఎందుకు దూరంగా ఉందని బండి సంజయ్ ప్రశ్నించారు. ఇది కాంగ్రెస్ పార్టీకి లాభం చేసేందుకు కాదా అని అడిగారు. లిక్కర్ కేసులో అరెస్టైన కవిత బెయిల్ కోసం అభిషేక్ మను సింఘ్వీ తీవ్రంగా కృషి చేశారని.. అందుకోసం ఆయనను రాజ్యసభకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పంపిస్తున్నాయని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ.. కేసీఆర్ చెప్పినట్టే నడుస్తోందని బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. మరికొన్ని రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం అవడం ఖాయం అని స్పష్టం చేశారు.

**లోపాయికారి ఒప్పందం..**

కాంగ్రెస్, బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం ఉందని, అందుకోసమే విగ్రహాల గొడవ తెరపైకి తీసుకొచ్చారని కేంద్రమంత్రి బండి సంజయ్ గుర్తుచేశారు. ఆరు గ్యారంటీల అమలు గురించి ఎక్కడ ప్రశ్నిస్తామోనని ముందుగా విగ్రహాల అంశాన్ని తీసుకొచ్చారని మండిపడ్డారు. సచివాలయం ముందు మాజీ ప్రధాని వాజ్ పేయి విగ్రహం నెలకొల్పాలని తమకు ఉంది. ప్రజా సమస్యల పరిష్కరించడం మంచిదని సూచించారు. విగ్రహాల అంశాన్ని పక్కనపెట్టి, పరిపాలనపై దృష్టిసారించాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు.

## ఫాం హౌస్ రాజకీయాలు..

**హైదరాబాద్ :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులకు ఫాం ఫౌస్‌లు ఉన్నాయని, తనకు ఏ ఫాం హౌస్ లేదని మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. స్నేహితుడి ఫాం హౌస్ లీజుకు తీసుకుని నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెప్పారు. తెలంగాణలో నిబంధనలు పాటించకుండా కట్టిన ఫాం హౌస్ లపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. ఈ క్రమంలో తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తన పేరు మీద ఏ ఫాం హౌస్ లేదని, తనకు అసలు ఫాం హౌస్ లేదని క్లారిటీ ఇచ్చారు.తన స్నేహితుడి వద్ద లీజుకు తీసుకున్న ఫాం హౌస్ నిర్వహిస్తున్నట్లు కేటీఆర్ చెప్పారు. ఒకవేళ ఆ ఫాం హౌస్ కనుక ఈబఒ, ఃబీటటవతీ జినీనివ లో ఉన్నట్లయితే ఫ్రెండ్ కు చెప్పి, ప్రభుత్వం తీసుకునే చర్యలకు సహకరించాలని కోరతానన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహా పలువురు కాంగ్రెస్ నేతలకు ఫాం హౌస్ లు ఉన్నాయని కేటీఆర్ ఆరోపించారు. కేవీపీ, మహేందర్ రెడ్డి సహా పలువురు కాంగ్రెస్ నేతలకు ఫాం హౌస్ లు ఉన్నాయని.. అవసరమైతే అవి ఎక్కడ ఉన్నాయో చూపిస్తాయన్నారు. జన్వాడతో ఇతర ఫాం హౌస్ లపై అక్కడే కూర్చుని అన్ని వివరాలు పరిశీలించి, చర్యలు తీసుకుందామా అంటూ సవాల్ విసిరారు.జన్వాడ ఫామ్ హౌస్‌ను హైడ్రా కూల్చివేస్తుందనే కథనాలపై కేటీఆర్ స్పందించారు. తన స్నేహితుడికి ఓ ఫాం హౌస్ ఉంటే తాను ఏడెనిమిదేళ్ల లీజుకు తీసుకున్నట్లు వెల్లడించారు. ఆ ఫాం హౌస్ బఫర్ జోన్‌లో ఉంటే కనుక తాను స్వయంగా వెళ్లి తన మిత్రుడితో మాట్లాడి... దగ్గర ఉండి మరీ కూలగొట్టించి వస్తానని కేటీఆర్ స్పష్టం చేశారు. అయితే అందరికీ ఒకే న్యాయం ఉండాలని, ఆ ఫామ్ హౌస్ కూల్చివేసిన తర్వాత.. నేరుగా వచ్చి మంత్రులు, కాంగ్రెస్ నేతలు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలో కట్టిన నిర్మాణాలను కూడా కూల్చివేయాలని ఛాలెంజ్ చేశారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సుఖేందర్ రెడ్డి, మధుయాష్కీ, కేవీపీ రామచంద్రరావు, పట్నం మహేందర్ రెడ్డిలకు సంబంధించిన నిర్మాణాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయని ఆరోపించారు. అక్రమ నిర్మాణాలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటే తమకు ఏ ఇబ్బంది లేదన్నారు.

# ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం భూ సేకరణ ప్రారంభించండి

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం సంగారెడ్డి – ఆమన్‌గల్ – షాద్‌నగర్ %-% చౌటుప్పల్ (189.20 కి.మీ.) మార్గానికి సంబంధించి భూ సేకరణ ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉత్తర భాగంలో ఇప్పటికే భూ సేకరణ చాలా వరకు పూర్తయినందున, దక్షిణ భాగంలోనూ ప్రారంభించాలన్నారు. ఈ రోడ్డు విషయంలో ఏవైనా సాంకేతిక, ఇతర సమస్యలుంటే కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని, అదే సమయంలో పనుల విషయంలో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆర్ఆర్ఆర్ మొత్తం మ్యాప్‌ను గూగుల్ మ్యాప్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. దక్షిణ భాగం ప్రతిపాదిత అలైన్‌మెంట్‌లో కొన్ని మార్పుచేర్పులను ముఖ్యమంత్రి సూచించారు. భవిష్యత్ అవసరాలే ప్రాతిపదికగా అలైన్‌మెంట్ ఉండాలని, ఈ విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి అన్నారు. తాను సూచించిన మార్పులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో పర్యటించి సమగ్ర నివేదికను త్వరగా అందజేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.


ఫ్యూచర్ సిటీకి సంబంధించి రేడియల్ రోడ్ల నిర్మాణంపైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. రహదారుల నిర్మాణానికి ముందే ఎక్కడెక్కడ అవి ప్రధాన రోడ్లకు అనుసంధానం కావాలి. సిగ్నల్, ఇతర సమస్యలు లేకుండా సాఫీగా ప్రయాణం సాగేందుకు వీలుగా నిర్మాణాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రేడియల్ రోడ్లు, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్‌ల అనుసంధానానికి అనువుగా ఉండాలని, ఫ్యూచర్ సిటీలో ఏర్పాటుకానున్న వివిధ రకాల



పరిశ్రమలు, సంస్థలకు ఉపయోగకరంగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు.

ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆర్ అండ్ బీ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన పాల్గొన్నారు.

## ఆగండి... ఆగండి



-మొదటిపేజీ తరువాయి

న్యాయస్థానంలో ప్రవీణ్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు.

ఈపిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరగింది. ఏ ప్రాతిపదికను హైడ్రాను ఏర్పాటు చేశారని.. హైడ్రా లీగల్ స్టేటస్ ఏంటని ఈ సందర్భంగా ధర్మాసనం ప్రశ్నించింది. హైడ్రా విధివిధానాలు ఏమిటి అడిగింది. ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేయడం అభినందిస్తున్నాం.. కానీ హైడ్రా ఏర్పాటు , హైడ్రా కమిషనర్‌కు ఉన్న పరిధులు ఏమిటని ధర్మాసనం ప్రశ్నించింది. నిర్మాణాలకు ఒక ప్రభుత్వ శాఖనే అనుమతులు ఇస్తుందని.. మరో శాఖ కూల్చివేస్తుందని తెలిపింది. 20 సంవత్సరాల క్రితం కట్టుకున్న బిల్డింగ్‌ను హైడ్రా కమిషనర్ ఇప్పుడు కూలుస్తున్నారని హైకోర్టు పేర్కొంది. హైడ్రా 111 జీవో పరిధిలోకి రాదని అడ్వకేట్ అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలియజేశారు. హైడ్రా పేరుతో హైడ్రామా క్రియేట్ చేస్తున్నారని పిటిషనర్ తరపున వాదనలు వినిపించారు. ఆగస్టు 14న కొంతమంది అధికారులు జన్వాడ ఫామ్ హౌస్‌కు వచ్చి కూల్చివేస్తామని బెదిరించారని.. ఇందులో వాటర్ వర్క్స్‌తో పాటు సివేజ్ బోర్డును పార్టీలుగా చేర్చలేదని పిటిషనర్ కోర్టుకు వెల్లడించారు. వాదనలు విన్న హైకోర్టు రేపటి (ఆగస్టు 22) వరకు జన్వాడ ఫామ్ హౌస్ కూల్చివేత చేపట్టవద్దని స్పష్టం చేసింది.

**ఫామ్‌హౌస్‌పై కేటీఆర్ రియాక్షన్**

జన్వాడ ఫామ్‌హౌస్‌పై బీఆర్ఎస్ వర్కిగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. “నాకంటూ ఏ ఫామ్ హౌజ్ లేదు. నా మిత్రుని ఫామ్ హౌజ్ లీజుకు తీసుకున్న. గత కొన్ని నెలలుగా లీజులో ఉంటున్న. అక్కడ నిబంధనల ప్రకారం లేకపోతే నేనే దగ్గరుండి కూలకొట్టిస్తా. అక్కడ తప్పు ఉంటే ఆ భవనాలు కూలగొట్టండి. తప్పు జరిగితే కూల్చడానికి నేను కూడా సహకరిస్తా. దాంతో పాటు నాతో రండి కాంగ్రెస్ నేతల ఫామ్ హౌజ్‌లు చూపిస్తా. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కేవీపీ, మహేందర్ రెడ్డి, గుత్తా సుఖేందర్ రెడ్డి, మధు యాష్కీ ఫామ్ హౌజ్‌లు కూడా ఉన్నాయి.వాటిని కూడా కూల్చండి, రేవంత్ రెడ్డికి ఎక్కడ ఉందో కూడా చూపిస్తా” అంటూ కేటీఆర్ పేర్కొన్నారు.

## ఏడు రాష్ట్రాల్లో టీ సేఫ్ యాప్ అమలు



**హైదరాబాద్ :** మహిళల్లో ఉన్న అభద్రత భావాన్ని పోగొట్టేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని మంత్రి సీతక్క అన్నారు. మహిళలకు రక్షణ, సామాజిక భద్రత కల్పించేలా మా ప్రభుత్వం కృషి చేస్తోంది. శిక్ష, శిక్షణ ఏకకాలంలో అమలయితేనే క్రైమ్ రేట్ తగ్గుతుంది. మహిళల మీద దాడులు జరిగితే సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం. అమ్మాయిలను, మహిళలను గౌరవించేలా ప్రజల్లో అవగాహన పెంచుతాం. మహిళలపై హింస పెరగడానికి డ్రగ్స్, గంజాయి కూడా కారణమవుతున్నాయి. వాటి కట్టడి కోసం ఇప్పటికే ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టింది. మత్తు బానిసలపై నిఘ పెంచుతాం. ఆస్పత్రుల్లో పని చేసే డాక్టర్లు కూడా అభద్రతాభావం లో ఉండటం బాధాకరం. మహిళా డాక్టర్లకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. మంత్రులు, ఉన్నతాధికారులతో త్వరలో కోర్ కమిటీ ఏర్పాటు చేస్తాం. అన్ని శాఖల్లో త్వరలో ఉమెన్ సేఫ్టీ కమిటీలు వేస్తాం. మహిళా భద్రత కోసం ప్రతి శాఖకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించే అంశాన్ని పరిశీలిస్తున్నామని అన్నారు. అమ్మాయిలు మహిళల భద్రత మీ బాధ్యత అని అన్ని విద్యాసంస్థలకు తెలియ చెబుతాం. అమ్మాయిలను, మహిళలను గౌరవించేలా పాఠశాలల్లో పాఠాలు బోధిస్తాం. పబ్లిక్ ప్లేసుల్లో ఆసుపత్రిలో సీసీ కెమెరాలను పెంచేలా చర్యలు చేపడతామని అన్నారు. మహిళా భద్రత కోసం మా ప్రభుత్వం ప్రారంభించిన టి సేఫ్ యాప్ బాగా పనిచేస్తుంది. టి సేఫ్ యాప్ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారింది. ఈ యాప్ ను ప్రారంభించేందుకు ఏడు రాష్ట్రాలు ముందుకొచ్చాయి. టి సేఫ్ యాప్ కు మరింత ప్రచారం కల్పిస్తాం. ఆటోలు, క్యాబ్ ల్లో టి సేఫ్ నెంబర్లను ప్రచారం చేస్తం. మహిళా భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర నివేదికను త్వరలో సీఎంకు సమర్పిస్తామని అన్నారు.

## మళ్లీ షురూ.. ఆ ఏరియాలో దంచికొడుతున్న వర్షం

**హైదరాబాద్:** గడిచిన మూడు, నాలుగు రోజులుగా భాగ్యనగరాన్ని వరణుడు వదలట్లేడు. సోమ, మంగళవారాల్లో హైదరాబాద్‌లోని చాలా ప్రాంతాల్లో భారీ వర్షం కురవగా.. బుధవారం కూడా అదే పరిస్థితి నెలకొంది. నగరం పశ్చిమాన ఉన్న శేరిలింగంపల్లి నియోజకవర్గంపై వర్షం ఎఫెక్ట్ భారీగా ఉంటోంది. ఇవాళ శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్, హైటెక్‌సిటీ, మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి, కొత్తగూడ, హఫీజ్‌పేట్, రాయదుర్గం, మియాపూర్, మదీనగూడ, అల్విన్ %ఇ% రోడ్స్, బీహెచ్ఈఎల్ చౌరస్తా, నల్లగండ్ల, తెల్లాపూర్, హెచ్‌సీయూ, మసీద్ బండ, గుల్‌మోహర్ పార్క్ కాలనీ, లింగంపల్లి రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది.



**భారీగా ట్రాఫిక్ జామ్..**

వర్షాల ప్రభావంతో శేరిలింగంపల్లిలోని ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. దీంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. బీహెచ్ఈఎల్ చౌరస్తాలో ఫ్లైఓవర్ నిర్మాణం జరుగుతుండటం, దానికి వర్షాలు తోడవటంతో రెండు కి.మీ.ల మేర ట్రాఫిక్ స్తంభించింది. అటు అన్ని సిగ్నళ్ల వద్ద వాహనాలు బారులు తీరాయి. ఆఫీసులు విడిచిపట్టే సమయం కావడంతో ఒక్కసారిగా వాహనాలు రోడ్లపైకి వచ్చేశాయి. ఐటీ కారిడార్ నుంచి వస్తున్న వాహనాలతో ఐకియా, రాయదుర్గం, హైటెక్ సిటీల్లో ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. అటు నగరంలోని దాదాపు అన్ని రూట్లలో మెట్రో రైళ్లు కిక్కిరిసి వస్తున్నాయి. ఇప్పటికే నగరానికి భారత వాతావరణ శాఖ నాలుగు రోజులపాటు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ అధికారులు సూచించారు.

## సంపాదకీయం

# న్యాయం అందించడంలోనూ పక్షపాతమా?

స్వాతంత్ర్యం తర్వాత దేశంలో వివక్షతో కూడిన దాడులు అనేకం జరిగాయి. దళిత మహిళలైన మరియమ్మ, సునీత ఘటనలు కూడా ఇందులో భాగమనే ప్రజాస్వామ్య వాదులు, మానవ హక్కుల కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటనలు పోలీసుల పైశాచికత్వాన్ని, వివక్షతో కూడిన దాడులపై మరోసారి చర్చకు దారితీశాయి. అయితే ఇలాంటి ఘటనలపై ఆయా ప్రభుత్వాలు వేగంగా స్పందించినట్టు కనిపించినా.. జాతి, కుల దురహంకారంపై పోలీసుల వ్యవహారశైలికి సంబంధించి అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇలాంటి వేలాది కేసులు దశాబ్దాలుగా కోర్టుల్లో కొనసాగుతూనే ఉండగా.. బాధితులకు న్యాయం అందని ద్రాక్షగా మిగులుతున్నది. 2021లో లాకప్ డెత్ అయిన మరియమ్మ కేసు, రంగారెడ్డి జిల్లా షాద్ నగర్‌లో పోలీసులు దళిత మహిళ సునీతపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారనే కేసులో పోలీసులపై చర్యలు తీసుకున్నప్పటికీ, బాధితులకు న్యాయం అందించడానికి, నిందితులకు శిక్ష వేయడానికి ఇంకెంత కాలం పడుతుందోననే ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. దేశంలోని పలు ప్రాంతాల్లో దళితులు, గిరిజనులు, ముస్లింలపై వివక్షతో అనేక దాడులు జరిగాయి. అయితే చాలా కేసుల్లో వాటిని రుజువు చేయడంలో ఇబ్బందులు ఎదురవడంతో దోషులు బయటపడినట్టు స్పష్టంగా అర్థమవుతున్నది. దేశంలో వివక్షతో కూడిన దాడుల్లో.. బాధితులకు అనుకూలంగా వచ్చిన తీర్పులు అంతంత మాత్రమేనని అనేక ఘటనలు రుజువు చేస్తున్నాయి. కేసులు, చార్జ్ షీట్ నమోదులో పోలీసుల వైపు నుంచి జరిగే జాప్యంతో నిందితులు తప్పించుకునే అవకాశాలే ఎక్కువగా ఉంటున్నాయి. చుండూరు ఘటనపై వెల్లువెత్తిన ప్రజాగ్రహం కారణంగా ఏర్పాటైన ప్రత్యేక కోర్టు పదహారేళ్ల సుదీర్ఘ విచారణ అనంతరం 2007లో నిందితులకు యావజ్జీవ కారాగార శిక్షను విధించగా, ఏడేళ్ల తర్వాత ఏపీ హైకోర్టు 21 మంది నిందితులకు కింది కోర్టు విధించిన శిక్షలను రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది. దీంతో బాధితుల బంధువులు సుప్రీం కోర్టును ఆశ్రయించగా, ఇప్పటికీ కేసు నడుస్తూనే ఉన్నది. కారంచేడు ఘటనలో గుంటూరు కోర్టు ఐదుగురికి యావజ్జీవ కారాగార శిక్ష, 46 మందికి 3 ఏళ్ల చొప్పున జైలుశిక్ష విధించింది. ఆ తర్వాత బెనిఫిట్ ఆఫ్ డౌట్ కింద 1998 జూలై 24న ఇచ్చిన తీర్పులో కింది కోర్టు విధించిన శిక్షలను హైకోర్టు కొట్టి వేసింది. ఆ తర్వాత సుప్రీంకోర్ట్‌లో స్పెషల్ లీవ్ పిటీషన్ దాఖలు చేయగా, 2008 డిసెంబర్ 19న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. అప్పటికే పలువురు నిందితులు మరణించడంతో ఇక మిగిలిన వారిలో ప్రధాన నిందితుడికి జీవిత ఖైదు, మరో 29 మందికి మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఇలా దేశంలో 20 శాతం కేసుల్లో మాత్రమే శిక్షలు పడుతున్నట్టు దళిత సంఘాలు చెబుతున్నాయి. చాలా కేసుల్లో కింది స్థాయి న్యాయస్థానాలు విధించిన శిక్షలను హైకోర్టులు, సుప్రీంకోర్టులు కొట్టివేసి, నిందితులను నిర్దోషులుగా వదిలిపెడుతున్నాయి. చాలా సందర్భాల లో సాక్ష్యాధారాలు రూపుమాపుతున్నారని, సాక్ష్యులను బెదిరిస్తున్నారని, బలవంతపు రాజీలు చేస్తున్నారని, విచారణలు సక్రమంగా జరగడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. అమెరికాలో, ఫేక్ డాలర్ నోట్ల అనుమానంతో డెరిక్, అతని ముగ్గురు సహచర అధికారులతో జార్జ్ ఫ్లాయిడ్‌ను అదుపులోకి తీసుకున్నారు. అయితే, ఫ్లాయిడ్‌ను తరలించే క్రమంలో పోలీసులు క్రూరంగా వ్యవహరించగా.. అతను ప్రాణాలు కోల్పోయాడు. జాత్యాహంకార హత్యగా ఇది ప్రపంచాన్ని కుదిపేసింది. ఈ ఘటన 25 మే 2020 న జరగగా సరిగ్గా ఒక సంవత్సరం 32 రోజుల తరువాత తీర్పు వచ్చింది. జార్జ్ ఫ్లాయిడ్ మరణానికి కారణమైన అధికారి డెరిక్ చౌవిన్‌కు ఇరవై రెండున్నర సంవత్సరాల జైలు శిక్ష విధించారు. 'ఈ తీర్పు భావోద్వేగాలతో, సానుభూతితో ఇచ్చింది కాదు. కానీ, ఫ్లాయిడ్ కుటుంబంతో పాటు అలాంటి ఎన్నో కుటుంబాలు అనుభవించిన తీవ్ర వేదనను గుర్తిస్తూ ఇచ్చిన తీర్పు' అని జడ్జి పీటర్ కాహిల్ విచారణ సందర్భంగా వ్యాఖ్యానించారు. అంతేకాకుండా జార్జ్ ఫ్లాయిడ్ మరణం విషయంలో, సిటీ కౌన్సిల్ ఆఫ్ మిన్నియాపొలిస్, ఫ్లాయిడ్ కుటుంబం మధ్య ఒప్పందం జరిగింది. దీని కింద, సిటీ కౌన్సిల్ ఫ్లాయిడ్ కుటుంబానికి 27 మిలియన్ డాలర్లు (సుమారు రూ.196 కోట్లు) ఇచ్చింది. భారతదేశంలో దళితులు, గిరిజనుల రక్షణ కోసం ఎన్ని చట్టాలున్నా నిందితులు ఎలాగోలా తప్పించుకుంటున్నట్టు స్పష్టంగా తెలుస్తోంది. దళితులు, గిరిజనుల రక్షణ కోసం షెడ్యూల్డ్ కులాలు, తెగల (అత్యాచారాల నివారణ)చట్టం-1989 అమలులో ఉంది. షెడ్యూల్డ్ కులాలు, తెగలపై జరిగే దాడులను ఈ చట్టం కింద విచారించి, నేరం తీవ్రతను బట్టి బాధితులకు సహాయం, పునరావాసం, నిందితులకు శిక్షలు నిర్ణయిస్తారు. అంతేకాకుండా అంటరానితనాన్ని అరికట్టడానికి అస్పృశ్యత నివారణ చట్టం-1955 కూడా ఉంది. దీనిని తర్వాత పౌరహక్కుల పరిరక్షణ చట్టంగా మార్చారు. ఈ చట్టం ప్రకారం అంటరానితనాన్ని పాటించడం, ప్రోత్సహించడం నేరం. దేశంలో చాలా చట్టాలు ఉన్నాయి. కానీ వాటి అమలులోనే పాలకుల చిత్తశుద్ధిలేమి స్పష్టంగా కనిపిస్తోంది. నేరాలు జరగడం, కేసులు వీగిపోవడంలో రాజకీయాలు కూడా తమ వంతు పాత్రను పోషిస్తున్నాయి. న్యాయ, అన్యాయాలను ప్రభావితం చేస్తున్నాయి. రాజకీయ ప్రభావం లేని పాలకులు.. పాలకుల ఒత్తిడి లేని పోలీసులు.. దీనికి తోడు న్యాయం జరిగే వరకు బాధితులకు అండగా నిలిచే ఉద్యమకారులు.. ప్రజలు, పక్షపాతం, ఒత్తిడి లేకుండా తీర్పు చెప్పే న్యాయస్థానాలు ఉంటే భారతదేశంలో కూడా న్యాయం సత్వరం అందే అవకాశముంటుంది.

# నిజాం పాలనలో తొలి హిందూ పోలీస్ కమిషనర్ పింగళి

పింగళి వెంకట రామారెడ్డి. నేటి తరానికి చెందిన చాలా మందికి ఎక్కువగా అపరిచితమైన పేరు. భాగ్యనగరం చిత్రపటంపై చెరగని సంతకం ఆయనది. నిజాం ప్రభువుకు విశ్వాస పాత్రులై, హైదరాబాద్ నగరంపై తనదయిన ముద్ర వేసుకుని, ప్రజలకు అనేక రంగాలలో సహాయ సహకారాలు అందించి ప్రజా శ్రేయస్సే ఏకైక లక్ష్యంగా, అంకిత భావంతో సేవచేసి అపారమైన ప్రేమాభి మానలను చూరగొన్న ప్రజాబంధువు ఆయన. నిజాం రాజుల ఏడు తరాల రాజ్య పాలనలో హైదరాబాదు నగర పోలీసు కమీషనర్ (కొత్వాల్) పదవికి నియమితులైన ప్రప్రథమ హిందువుగా చరిత్రలో మిగిలి పోయారాయన. వెంకట రామారెడ్డి (ఆగష్టు 22, 1869 – జనవరి 25, 1953) నిజాం పరిపాలనలో పోలీసు ఉన్నతాధికారి. నిజాం ప్రభువు వద్ద తమకు గల పలుకుబడి వల్ల ఎన్నో సంస్థలను స్థాపించారు. ఎన్నింటికో సాయం అందించారు. విద్యా వ్యాప్తికి ఎనలేని కృషి చేశారు. హైదరాబాద్ లో రెడ్డి హాస్టల్ నెలకొల్పారు. ఆయన1869, ఆగష్టు 22 న వనపర్తి జిల్లా కొత్త కొండ మండలం ఒక చిన్న గ్రామంలో జన్మించారు. తల్లిదండ్రులు కేశవరావు, జారమ్మ. ఆయన పుట్టగానే కొద్ది సమయం లోనే తల్లి మరణించగా, తొమ్మిది సంవత్సరాల పాటు రాయణి పేటలో అమ్మమ్మ కిష్టమ్మ చెంత పోషణలో పెరిగారు. చిన్నప్పుడు ఖాన్గీ (ప్రైవేటు) బడిలో భారత, భాగవతాలు చదివారు. తరువాత నాలుగు సంవత్సరాలు వనపర్తి పాఠశాలలో ఉర్దూ, ఫార్సీభాషను చదువు కున్నారు. తరువాత విలియం వాహబ్ దగ్గర కన్నడ, మరాఠీ భాషలు నేర్చుకున్నారు. నజర్ మహమ్మద్ సహాయంతో 1886లో ముదిగ్లు ఠాణాకు అమీను (సబ్ ఇన్స్‌పెక్టర్) గా నియమితులైనారు. తరువాత నిజాం సొంత ఎస్టేటు వ్యవహారాలలో ప్రత్యేక అధికారిగా కొంత కాలం వ్యవహరించారు. నిజాయితీ, సమర్ధత, విధుల నిర్వహణలో చాకచక్యం కారణంగా అనతికాలంలో పదోన్నతి లభించింది. మహబూబ్ నగర్, నిజామాబాద్, కరీంనగర్, గుల్బర్గా, అత్రాఫ్ బల్దా (రంగారెడ్డి) జిల్లాలో పోలీసు అధికారిగా విధులు నిర్వహించారు. ఆ తరువాత ఆయన రాజధాని నగరం హైదరాబాద్‌లో నాయెబ్ కొత్వాల్‌గా నియమితులైనారు. అనంతరం కొత్వాల్ (సిటీ పోలీస్ కమిషనర్) అయ్యారు. వేల్సు యువరాజు హైదరాబాదు వచ్చినప్పుడు గట్టి భద్రతా ఏర్పాట్లుచేసి గుర్తింపు పొందారు. 1933 ఏప్రిల్‌లో పదవీ విరమణ చేశారు. వెంకట రామారెడ్డి ఎన్నో సంస్థలను పోషించారు. శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా




నిలయం వేమనాంధ్ర భాషా నిలయం, బాల సరస్వతి గ్రంథాలయం పురోభివృద్ధికి సహాయం అందించారు. 1946లో జరిగిన 26వ ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ మహాసభకు అధ్యక్షత వహించారు. హైదరాబాదులో రెడ్డి విద్యార్థి వసతి గృహం నెలకొల్పారు. తెలంగాణలో విద్యావ్యాప్తి లోనూ, రాజకీయ చైతన్యం నింపడం లోనూ రెడ్డి హాస్టల్ కీలక పాత్ర పోషించింది. హాస్టల్‌ను ప్రారంభించేందుకు గద్వాల మహారాణి, వనపర్తి రాజా, పింగళి కోదండరాం రెడ్డి, గోపాలు పేట, దోమకొండ రాజా, జటప్రోలు రాజా తదతరుల నుంచి దాదాపు లక్ష రూపాయల వరకు చందాలు పోగు చేశారు. తొలుత నగరంలో అద్దె ఇంట్లో రెడ్డి హాస్టల్‌ను ప్రారంభించారు. తర్వాత 1918లో ప్రస్తుతం అబిడ్స్‌లో ఉన్న రెడ్డి హాస్టల్ సొంత భవనంలోకి మారింది. మాతృభాష పట్ల జరుగుతున్న నిరాదరణను చూడలేక, 26 మే 1943 బుధవారం రెడ్డి హాస్టల్ గ్రంథాలయంలో నాటి ప్రముఖ పండితులు, భాషాభిమానులు, కవులు, రచయితలు సమావేశం నిర్వహించిన ఫలితంగా తెలుగు భాషా సంస్కృతుల ప్రచారం ప్రధాన లక్ష్యంగా ఒక సంస్థను స్థాపించాలని చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. సంస్థకు 'నిజాం రాష్ట్ర ఆంధ్ర సారస్వత పరిషత్తు' అని పేరు పెట్టారు. పరిషత్తు ద్వితీయ మహాసభ ఓరుగల్లులో 1944 డిసెంబర్ 28, 29, 30 తేదీల్లో వైభవంగా జరగగా, ఉదయ రాజు రాజేశ్వరరావు ఆహ్వాన సంఘానికి అధ్యక్షులు కాగా, కాళోజీ నారాయణరావు కార్యదర్శిగా, మహాసభను రాజాబహద్దూర్ వెంకట రామారెడ్డి ప్రారంభించారు. సురవరం ప్రతాపరెడ్డి అధ్యక్షత వహించారు. 1946 మార్చి 15, 16, 17 తేదీల్లో తృతీయ మహాసభలు జరిగాయి. లోకనంది శంకరనారాయణ రావు సభలకు అధ్యక్షత వహించారు. రాజా బహదూర్ వెంకట రామారెడ్డి సభలను ప్రారంభించారు. నారాయణ గూడ ఆంధ్ర బాలికోన్నత పాఠశాలకు చాలా కాలం అధ్యక్షులుగా పనిచేశారు. ఆంధ్ర విద్యాలయ కార్యవర్గానికి మరణించే వరకు అధ్యక్షులుగా ఉన్నారు. 1926లో "గోలకొండ పత్రిక" స్థాపనకు ముఖ్య కారకులయ్యారు. ఆ కాలంలో ఆయన వలన సహాయం పొందని తెలుగు సంస్థ లేదంటే అతిశయోక్తి కాదు. హరిజనోద్ధరణకు ఏర్పడిన సంఘాలకు, అనాథ బాలల ఆశ్రమాలు, కుష్టు నివారణ సంఘం జంతు హింసా నివారణ సమితి వంటి సంస్థలతో పనిచేసి, వాటికి ఉదారంగా ధన సహాయం చేశారు. ఈ క్రమంలోనే 1933లో రెడ్డి బాలికల హాస్టల్ (నారాయణ గూడ), 1954లో రెడ్డి మహిళా కళాశాల (నారాయణగూడ) లను ప్రారంభించారు. పింగళి సేవలకు గుర్తింపుగా నిజాం రాజు జన్మదినోత్సవం సందర్భంగా 1921లో "రాజా బహద్దూర్" అనే గౌరవం ఇచ్చారు. బ్రిటిష్ ప్రభుత్వం 1931లో ఆయనకు "ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్" గౌరవం ప్రదానం చేశారు. వెంకట రామారెడ్డి కాంస్య విగ్రహం హైదరాబాదులో నారాయణగూడ చౌరస్తాలో ప్రతిష్ఠించారు. వెంకట రామారెడ్డి పేరుతో హైదరాబాద్‌లో ఒక మహిళా కళాశాల స్థాపితమైంది. ఆయన పేరు మీద ట్రస్టును ఏర్పాటుచేసి, ఆ ట్రస్ట్ ద్వారా హైదరాబాద్, సైబరాబాద్ మూడు కమిషనరేట్ల పరిధిలో పనిచేస్తున్న పోలీస్ అధికారులు విధుల్లో ప్రతిభ కనబర్చిన వారికి రాజాబహద్దూర్ వెంకట రామారెడ్డి అవార్డును అందజేస్తున్నారు. పధ్నాలుగు సంవత్సరాలు హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్‌గా పనిచేసి, గ్రామీణ విద్యార్థుల చదువు కోసం రెడ్డి హాస్టల్ స్థాపించి, ఎందరో తెలుగువారు వెలుగులోకి రావడానికి కారకుడైన మహానుభావుడు కొత్వాల్ వెంకటరామారెడ్డి జనవరి 25 తేదీన 1953 సంవత్సరంలో పరమ పదించారు. లోయర్ ట్యాంక్ బండ్ లోని దోమలగుడ ప్రాంతంలో ఆయన సమాధి ఉంది.

# అఖండ మహిమాన్వితుడు శ్రీగురు రాఘవేంద్రుడు

'పూజ్యాయ రాఘవేంద్రాయ సత్య ధర్మ రథాయచ భజతాం కల్ప వృక్షాయ నమతాం కామధేనవే' శ్రీ గురు రాఘవేంద్ర స్వామి (1595-1671) హిందూ మత ద్వైత సిద్ధాంతానికి సంబంధించిన ఒక ప్రముఖమైన గురువు. 16వ శతాబ్దంలో జీవించారు. ఈయన వైష్ణవాన్ని (విష్ణువుని కొలిచే సిద్ధాంతం) అనునయించారు, మధ్వాచార్యులు బోధించిన ద్వైతాన్ని అవలంబించారు. ఈయనను శిష్యగణం ప్రహ్లాదుడి అవతారంగా భావిస్తారు. తమిళ నాడు లోని కుంభకోణం మధ్వ మఠాన్ని 1624 నుండి 1636 వరకూ మఠాధిపతిగా పాలించి ఆపై ఉత్తరానికి యాత్రలు చేసారు. ఈయన శ్రీమూల రాముడి, శ్రీ పంచముఖ ముఖ్య ప్రాణదేవరు (పంచముఖ హనుమంతుడు) యొక్క పరమ భక్తులు. పంచముఖిలో తపస్సు చేశారు, ఇక్కడ పంచముఖ హనుమంతుణ్ణి దర్శించారు.(హనుమంతుని పంచముఖ దర్శనం శ్రీరామ చంద్రులు తర్వాత దర్శించినది శ్రీ రాఘవేంద్ర తీర్థులు మాత్రమే) మంత్రాలయంలో తన మఠాన్ని స్థాపించారు, ఇక్కడే జీవ సమాధి పొందారు. శ్రీ రామవేంద్ర తీర్థ స్వామి విలక్షణ ప్రతిభగల, అద్భుత మహిమలు నెఱపిన మహనీయుడు. ఈయన తుంగభద్ర తీరమునందు మంత్రాలయము అను ప్రదేశములో శ్రావణ బహుళ ద్వితీయ నాడు (క్రీ.శ.1671) బృందావనములో ప్రవేశించాడు. ఆ దినాన్ని స్వామి ఆరాధనా దినంగా జరుపు కుంటారు. రాఘవేంద్ర తీర్థస్వామి అన్నది ఆ వ్యక్తి సన్యాసాశ్రమపు నామము. పూర్వాశ్రమంలో ఈయన పేరు వెంకట భట్టు. తండ్రి పేరు వీర కృష్ణ భట్టు. తల్లి పేరు గోపమ్మ, ఆ దంపతులకు అతను చివరి కొడుకు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుడైన వెంకటభట్టు చాలా తెలివైన వాడు. సంస్కృతంలో, కావ్యములు వేదాలు, మీమాంస మున్నగునవి ఈయన మధురకు చెందిన శ్రీలక్ష్మీ నరసింహాచారి వద్ద చదువు కున్నాడు. తాత శ్రీకృష్ణ దేవాయల ఆస్థాన వైణికుడిగా వుండేవాడు. వెంకట నాథుడి బాల్యం లోనే తల్లిదండ్రులు గతించారు. బావగారైన లక్ష్మీనారాయణ చేరదీశాడు. బావ పెంపకంలోనే వెంకట నాథుడు సర్వశాస్త్ర పారంగతుడయ్యాడు.

విద్యాభ్యాసానంతరము సరస్వతి బాయిని వివాహం చేసుకుని, పేదరికం కారణంగా, తన కాపురాన్ని కుంభ కోణమునకు మార్చాడు. అక్కడ శ్రీ మధ్వాచార మతగురువులలో ఒకరైన శ్రీ సుధీంద్ర తీర్థ స్వామి వారికి శిష్యుడయ్యాడు. గురువు చెప్పగా శిష్యుడు వ్యాఖ్య వ్రాస్తూ ఉంటూ ఉండేవాడు. ఒకనాడు ఒక ఘటం గురువుకే విడివడలేదు. ఆలోచించి రేపు చెబుతానని గురువు ఆనాటికి పాఠం చూపించాడు. ఆ రాత్రి శిష్యుడు గురువుకు సందేహం వచ్చిన ఘట్టానికి సంబంధించిన వ్యాఖ్య తాను రచించి మరీ నిద్రపోయాడు.



మరునాడు గురువు శిష్యుని ఎంతగానో పొగడి అతనికి ఇతర శిష్యుల సమక్షంలో 'పరిమళ ఆచార్య అను బిరుదం ఇచ్చారు. కొన్నాళ్లకు శ్రీ సుధీంద్ర తీర్థస్వామికి జబ్బు చేయగా, తనకు అవసానకాలం సమీపించిన విషయం తెలుసుకుని, తన అనంతరం మధ్వ పీఠం నడవ డానికి వెంకట భట్టే తగిన వాడని నిర్ణయించారు. ఆజ్ఞాపూర్వకంగా గురువు చెప్పినది శిష్యుడు విన్నా, తనకు నడి వయస్సు భార్య యువతి, ముక్కుపచ్చలారని, ముద్దు కుమారుని కలిగి ఉన్న పరిస్థితులలో విచారించి, భగవత్ కైంకర్యంనకే తన భవిష్య జీవితాన్ని అంకితం చేయడానికి కృత నిశ్చయుడయ్యాడు. సుధీంద్రులు వెంకట నాథుని తంజావూరు చెంతగల హనుమంత పురం లోని తన ఆశ్రమానికి తీసుకుని పోయి శాస్త్రోక్తంగా సన్యాస దీక్షనిచ్చి పీఠాధిపత్యం అప్పగించాడు. దీక్షానామం "శ్రీ రాఘవేంద్ర తీర్థస్వామి" అనే పేరు స్వీకరించాడు. కొద్ది కాలానికి అనంతరం సుధీంద్ర తీర్థస్వామి తనువు చాలించాడు. శ్రీ రాఘవేంద్రుడు పీఠ అధిపతి అయ్యాడు. ఈయన ప్రహ్లాదుని అపరావతారమని, అందువలన యెన్నో యోగ మహిమలు నెరప గలుగు తున్నాడని ప్రఖ్యాతి కలిగింది. కాలక్రమాన రాఘవేంద్ర స్వామి వృద్ధుడయ్యాడు. భౌతిక కాయం బృందావనంలో ప్రవేశింపవలసిన కాలం వచ్చిందని తెలుసు కున్నారు. ప్రహ్లాదుడు యాగం చేయడం చేత పవిత్రత కూర్చుకున్నదని ప్రఖ్యాతి గల మాంచాలి అనే గ్రామాన్ని స్వామి తన బృందావన స్థానంగా ఎంచుకున్నాడు. ఆ గ్రామం తుంగభద్ర తీరాన ఆదోని తాలూకా ఉత్తరపు కొనను ఉన్నది. గ్రామదేవత పేరు మాంచాలమ్మ. మాంచాలమ్మ ఆలయాన్ని పట్టి ఆ ఊరికి మాంచాలి అనే పేరు వచ్చింది. స్వామి బృందావనం వెళ్ళాక, అక్కడికి వెళ్లిన రోగులు కుష్టు, మూగ, గుడ్డి మున్నగు దారుణ వ్యాధులతో బాధ పడేవారు. మంత్ర ముగ్ధులయి రోగనిర్ముక్తులు అవుతూ ఉండడం వల్ల దానికి మంత్రాలయం అనే పేరు వచ్చింది. ఆ గ్రామాన్ని నవాబు సిద్ధి మస్సానెత్‌ఖాన్, స్వామికి (మద్రాస్ డిస్ట్రిక్ట్ గెజిటీర్ పునర్ముద్రణ 1916 చాప్టర్ 15 ఆదోని తాలూకా పేజీ 213) శ్రోత్రియంగా ఇచ్చాడు. మద్రాసు గవర్నర్ థామస్ మన్రోకు రాఘవేంద్ర స్వామి చూపిన అద్భుతాలు బళ్లారి జిల్లా గెజిటీర్‌లో చూడవచ్చు. అలా రాఘవేంద్రుల యశశ్చంద్రికలు దశదిశలా పాకాయి. వెంకన్న పంతులు విశేష ధనం వెచ్చించి అక్కడ స్వామి బృందావనానికి ఏర్పాట్లు చేసి గుళ్లు గోపురాలు కట్టించారు. రాఘవేంద్ర స్వామి సంగీతంలో కూడా నిష్ణాతులే, ఆయన కాలంలో ఆయనో గొప్ప వైణికుడు కూడా. గురువు తరువాత మఠం బాధ్యతలు స్వీకరించి ఆపై దక్షిణ భారత దేశమంతా విజయం చేయటానికి వెళ్లి వచ్చి, మార్గంలో ఎన్నో అద్భుతాలను తన శిష్యబృందానికి చూపిస్తూ మధ్వప్రోక్త ద్వైత సిద్ధాంతానికి బాగా ప్రచారం చేసారు. అసమాన శేముషీ దురంధరుడైన రాఘవేంద్రునికి టిప్పణాచార్య చక్రవర్తిగా బిరుదు లభించింది. వ్యాకరణ శాస్త్రంలో ఆయన ప్రజ్ఞా పాటవాలకు మెచ్చి మహా భాష్యకార బిరుదంతో సన్మానించారు. ఆయన స్వతంత్ర రచనల్లో జైమిని పూర్వ మీమాంస సూత్రాలకు రాసిన భాష్యం భట్ట సంగ్రహం భారతీయ తత్వశాస్త్రానికి అపురూపమైన కానుక. వివిధ భాషలకు సులభంగా వ్యాఖ్యానాలు రచించి మధ్వ సిద్ధాంత ఔన్నత్యాన్ని ప్రతిపాదించాడు. ఐతరేయోపనిషత్తు మినహా తొమ్మిది ప్రధాన ఉపనిషత్తులకు వ్యాఖ్యానాలు రచించాడు. 1671 లో తన శిష్యబృందంతో రాబోయే 800 సంవత్సరాలు జీవించే ఉంటానని చెప్పి మంత్రాలయంలో జీవసమాధి పొందడానికి సంసిద్ధుడైనాడు. క్రీస్తుకు 1671 వ సంవత్సరం శ్రావణ బహుళ ద్వితీయ గురువారం నాడు శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావనంలో ప్రవేశించాడు. వేదమంత్ర పఠనం జరుగుతూ ఉండగా స్వామి అందులో కూర్చున్నాడు. అక్కడ చేరిన వేలకొలది భక్తులు హరినామ కీర్తన సాగిస్తూ ఉండగా స్వామి నైమిత్తికాలు పూర్తి చేసుకుని శుచియై చేతిలో వీణను పట్టుకుని సమాధిలో ప్రవేశించాడు. శ్వాసని నిలిపివేసి మనోలయం చేశాడు. గండకీ నది నుంచి తెప్పించిన 1200 సాలిగ్రామాలతో బృందావన సమాధిని మూసివేశారు. సమాధి గతుడైన తర్వాత ఆయన చూపిన మహిమలు, చేసిన అద్భుతాలు కోకొల్లలు. 700 సంవత్సరాలు సూక్ష్మ రూపంలో బృందావనంలో ఉండి తన భక్తులను అనుగ్రహిస్తానని ఆయన ప్రకటన చేశాడు. శ్రీరాఘవేంద్రులు జ్ఞాన సంపన్నుడు, సిద్ధపురుషుడు.

# మౌమితకు న్యాయం చేయాలి
# టీఎంసీ ప్రభుత్వాన్ని రద్దు చేయాలి

**మల్యాల రాకేష్ ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి**



**శాసనసభ జగిత్యాల ప్రతినిధి ఆగష్టు 21** పశ్చిమ బెంగాల్ లోని కలకత్తా ఆర్జీకర్ మెడికల్ కళాశాలలో పీజీ ద్వితీయ సంవత్సరం చదివే ట్రైనీ జూనియర్ డాక్టర్ మౌమిత పై జరిగిన అత్యాచారానికి నిరసనగా ఏబీవీపీ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ చౌరస్తా దగ్గర ప్లే కార్డులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్లో మహిళల మౌమిత ట్రైనింగ్ డాక్టర్ మీద హత్యాచారం జరిగి పది రోజులు గడుస్తున్న అక్కడ ఉన్న టీఎంసీ రాష్ట్ర ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం బాధాకరమని దోషులను కాపాడుతూ సాక్షాలను కప్పుపుచ్చుతుంది. హత్యాచారాలను,అరాచకాల ను పట్టించుకోకుండా ముఖ్యమంత్రి మహిళా అయినప్పటికీ వారం పది రోజుల నుండి నిరసన వ్యక్తం చేస్తున్నా స్పందించకపోవడం సిగ్గుచేటు అని వారు అన్నారు. అదేవిధంగా ఆర్జీకర్ మెడికల్ కళాశాల మరియు ఆసుపత్రి ముందల నిరసన చేస్తున్న డాక్టర్లపై టీఎంసీ పార్టీ గూండాలు వారిపై దాడి చేసి కళాశాలను ధ్వంసం చేసి జూనియర్ డాక్టర్ మౌమీత అత్యాచారానికి సంబంధించిన పత్రాలను కనుమరుగు చేసి మౌమీత ఆత్మహత్యకు పాల్పడిందని ప్రేరేపించడాన్ని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తీవ్రంగా ఖండిస్తుంది. బెంగాల్ రాష్ట్ర ముఖ్యమంత్రి మమత బెనర్జీ కి ఏమాత్రం రాజ్యాంగం పట్ల చిత్తశుద్ధి ఉన్న వెంటనే వారి పదవికి రాజీనామా చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. హత్యాచారానికి పాల్పడినటువంటి వ్యక్తులు ఏ పార్టీకి చెందిన వారైనా సరే దోషులను బహిరంగంగా ఉరితీయాలి. హత్యాచారానికి పూర్తి బాధ్యత వహిస్తూ కుటుంబానికి న్యాయం చేయాలి, ఈ సంఘటనపై అధికారుల అలసత్వం మహిళల పైన ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుంది. కాబట్టి వెంటనే ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలి. లేనియెడల ఏబీవీపీ దేశవ్యాప్తంగా తీవ్రంగా ఉద్యమిస్తుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి కుందారపు రాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మడవేణి సునీల్, విష్ణు, విగ్నేష్, పునీత్, విశాల్, సిద్దు, హర్ష, మనోజ్, చందు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మూడు రోజులపాటు జరగనున్న
# శ్రీ శ్రీశ్రీ కట్ట మైసమ్మ అమ్మవారి విగ్రహప్రతిష్ట ఉత్సవాలు





**వేద పండితులు బాల బ్రహ్మాచార్యులు, బసవేశ్వర శాస్త్రి, నాగరాజు శర్మ లచే అమ్మవారి విగ్రహ ప్రాణప్రతిష్ట**

**ఆలయ కమిటీ చైర్మన్ మొక్తాల బాలమణి వెంకటయ్య**

**ఆమనగల్లు, ఆగస్టు 21 శాసనసభ న్యూస్ కల్వకుర్తి ప్రతినిధి:** ఆమనగల్ పట్టణంలో సురసముద్రం శ్రీ కట్ట మైసమ్మ అమ్మవారి ఆలయంలో శ్రీ సద్గురు శాంకరి అగోరిమాత మహాగాయత్రి ఉపాసకులు, నారాయణ పత్రంగిరాదేవి వ్యవస్థాపకులు, పెద్దరికట్ల బాల బ్రహ్మాచార్యులు, పోలేపల్లి వాస్తవ్యులు బసవేశ్వర శాస్త్రి, నాగరాజు శర్మ, వేద పండితులచే శాస్త్రోక్తంగా వేదమంత్రోచ్చారణల నడుమ బుధవారం నాడు అమ్మవారి భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా మూడు రోజులపాటు జరిగే శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనకు మొదటిరోజు జరగవలసిన కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం బ్రహ్మ






ముహూర్తంలో మంగళ వాయిద్యాలతో గంగమాత పూజ, నాగరాజు పుట్టపూజ, గణపతి పూజ, అఖండ ప్రజ్వలన, పుణ్య వాచనము, అంకురారోహణము,సర్వతో భద్ర ఆహ్వానాది పూజా కృతువులు, అమ్మవారి అభిషేకం, గ్రామదర్శిని తదుపరి యంత్ర పూజ 108 కలశాలతో విశేష అభిషేకం జరిపించారు. గురువారం మహా యజ్ఞం, శుక్రవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ మోక్తాల బాలమణి వెంకటయ్య, తల్లోజు లలిత వెంకటయ్య, పాపిశెట్టి రాము, మొక్కల చిన్న వెంకటయ్య, తట్టిపల్లి వెంకటయ్య, ఎర్రవోలు రాజు, గొడుగు శ్రీశైలం, మద్దూరు సైదులు, అమ్మవారి భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# డంపింగ్ యాడ్ లో చెత్త
# వెయ్యనివ్వడం లేదని ఆటో కార్మికుల ఆవేదన





**మేడ్చల్ జిల్లా, ఆగస్టు 21 శాసనసభ న్యూస్ :** కాప్రా జిహెచ్ఎంసి పరిధిలోని డంపింగ్ యాడ్ లో చెత్త వేయకుండా కొంతమంది బడాబాబులు ఆపారు. దీనిపద్యంలో ప్రజలు నానా ఇబ్బందులు పడుతూ పదేపదే ఫోన్లు చేసి చెత్త తీసుకువెళ్లాలని ఆటో కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆటో కార్మికులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కాప్రా పరిధిలో చెత్త డంపింగ్ చేస్తున్నామని, ఇప్పుడు ఇక్కడచెత్త డంపింగ్ చేయవద్దని చెప్పడంతో ఆటో కార్మికులందరం ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా సమయంలో ఎన్నో సేవలు చేశామని,నాలుగు రోజుల నుండి ఇంటి యజమానులు చెత్త తీసుకువెళ్లాలని ఫోన్లు చేస్తున్నారని,ఇప్పుడు కొంతమంది గిట్టనివాళ్ళు వెనుక ఉండి నడిపిస్తూ మమ్ములను ఇక్కడ చెత్త వేయకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ప్రజల సమస్యలను పరిగణలోకి తీసుకొని ఇకనైనా జిహెచ్ఎంసి అధికారులు, ప్రజప్రతినిధులు స్పందించి ఇబ్బందులు పెడుతున్న వారెవరో తెలుసుకుని ఈ సమస్యను పరిష్కరించాలని జిహెచ్ఎంసి ఆటో కార్మికులు కోరుతున్నారు.

## మునుకుంట్ల యాదయ్య గౌడ్ మరణం బాధాకరం

**భౌతిక కాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్**





**చింతపల్లి, ఆగస్టు 21 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** చింతపల్లిమండలం పోలేపల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మునుకుంట్ల శేఖర్ గౌడ్ తండ్రి మునుకుంట్ల యాదయ్య గౌడ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. విషయం తెలుసుకొని ఎమ్మెల్యే నేనా వత్ బాలునాయక్ బుధవారం ఆయన స్వగ్రామంలో మునుకుంట్ల యాదయ్య గౌడ్ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించి,భరోసా కల్పించారు. ఎమ్మెల్యేతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగభూషణం, మాజీ ఎంపిపి భవాని పవన్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు అంగిరేకుల గోవర్ధన్,మాస భాస్కర్,యూత్ కాంగ్రెస్ నాయకులు కిన్నెర హరికృష్ణ, కొర్ర రాంసింగ్ నాయక్, మూనుకుంట్ల శేఖర్, శ్రీశైలం గౌడ్,కొండల్ యాదవ్, కృష్ణ గౌడ్, రహీం తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతి బాపులే గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




**శాసనసభ జగిత్యాల ప్రతినిధి ఆగష్టు 21** జగిత్యాల జిల్లా లోని రాయికల్ మండలం అల్లిపూర్, మెట్ పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలను బుధవారం రోజున జగిత్యాల మరియు మెటుపల్లి ఆర్.డి.ఓ తో కలిసి జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ గురుకుల పాఠశాలను మొత్తం సందర్శించి విద్యార్థుల స్థితిగతులను, వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యా ప్రమాణాలు, మౌళిక సదుపాయాల గురించి విద్యార్థులతో మాట్లాడారు. ఇందులో భాగంగా గురుకుల పాఠశాలకు కాంపౌండ్ వాల్, టాయిలెట్లకు డోర్ లను, మెస్ డోర్స్, చిన్న చిన్న మరమ్మతులను చేయించాలని అధికారులకు సూచించారు. డైనింగ్ హాల్ షెడ్ నిర్మాణానికి ఎస్టిమేషన్ సమర్పిస్తే నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ప్రిన్సిపాల్ మరియు టీచర్లతో విద్యార్థుల విద్యా, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. కలెక్టర్ వెంట ఆర్.డి.ఓ మధుసుధన్, మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్ జిల్లా సంక్షేమ అధికారి నరేష్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఎల్.సాయిబాబా, డిప్యూటీ తహసీల్దార్, ఎంపిడిఓ, గురుకుల పాఠశాల జిల్లా కో-ఆర్డినేటర్, సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి



**చింతపల్లి, ఆగస్టు 21 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన కాటపాక శ్రీను కూతురు నూతన పట్టు వస్త్ర అలంకరణ మహోత్సవానికి తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి, హాజరై చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తీదేడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు శివర్ల శంకర్ యాదవ్, ఉపాధ్యక్షులు రాసిక శంకర్ ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్, వార్డ్ మెంబర్ లక్ష్మయ్య, సందే యేసు, రాసిక వెంకటేష్, సందే బిక్షం, చంద్రయ్య, జక్కుల రాములు, రెడ్డి చంద్రయ్య, రోడ్డ వెంకటయ్య, శివ, సందే వెంకటయ్య, మల్లి గారి యాదయ్య, కోటయ్య, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు

## మీ సేవ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఈ జిల్లా మేనేజర్



**జగిత్యాల శాసనసభ న్యూస్ ప్రతినిధి ఆగష్టు 21** జగిత్యాల జిల్లా రాయికల్, కోరుట్ల మండలంలోని మీసేవ కేంద్రాలను ఈ జిల్లా మేనేజర్ మమత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మీసేవ పనితీరును మీసేవ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా నూతనంగా ప్రవేశపెట్టిన క్యూఆర్ కోడ్ పేమెంట్ విధానాన్ని పరిశీలించి ప్రజలందరూ క్యాస్ లెస్ డిజిటల్ పేమెంట్ చేయాలని సూచించారు. దీనివలన ఎలాంటి అదనపు రుసుము చెల్లించకుండా ఉపయోగపడుతుందని ప్రజలకు తెలిపారు. జిల్లాలో అన్ని మీసేవ సెంటర్లు ఈఎస్డి గైడ్లెన్స్ ప్రకారము నడుచుకోవాలని దరఖాస్తుదారుల దగ్గర ఎలాంటి అధిక రుసుములు తీసుకోకుండా మీసేవ సర్వీసులు చేయాలని హెచ్చరించారు. లేకపోతే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజిటిఎస్ మీసేవ జిల్లా మేనేజర్ చేతన్ పాల్గొన్నారు.

# బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా గొడ్డటి మధు యాదవ్

**పలు బాధ్యతలు అంకితభావంతో నిర్వహించిన మధు యాదవ్**



**చింతపల్లి, ఆగస్టు 21 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** నల్గొండ జిల్లా, దేవరకొండ నియోజకవర్గం, చింతపల్లి మండలంలోని నెల్వలపల్లి గ్రామానికి చెందిన గొడ్డటి మధు యాదవ్ చిన్న వయస్సు నుండే సంఘ భావజాలానికి ఆకర్షితులై నల్గొండ పోప్ పాల్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న సమయంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సంస్థలో సభ్యత్వాన్ని తీసుకొని కార్యకర్తగా పరిచయం అయ్యాడు, 2017 లో ఏబీవీపీ దేవరకొండ నగర కార్యదర్శిగా, 2019 లో ఏబీవీపీ దేవరకొండ భాగ్ కన్వీనర్ గా, 2020 లో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేశాడు. తరవాత అమిత్ షాటీమ్ లో 3 సంవత్సరాలు పని చేస్తూ దుబ్బాక, హుజురాబాద్ ఉప ఎన్నికల్లో కీలక పాత్ర వహించాడు. మునుగోడు ఉప ఎన్నికల్లో తాను ఇన్చార్జితీసుకున్న చౌటుప్పల్ లో బిజెపికి మెజారిటీ ఓట్లను రాబట్టడంలో కీలక పాత్ర వహించాడు. 2023 లో బీజేవైఎం దేవరకొండ నియోజకవర్గకో కన్వీనర్ గా నియమితులయ్యారు. దేవరకొండ నియోజకవర్గంలో బిజెపిలో యువమోర్చను కీలక పాత్ర ఉంచడంలో ముందుండి నడిపించారు. 2024 ఎంపీ ఎన్నికల్లో భువనగిరి, నల్గొండ



పార్లమెంటులో బీజేపీకి ఓటు బ్యాంకు పెరగడంలో కీలక పాత్ర వహించారు. ప్రస్తుతం 2024 ఆగష్టు 20 న బీజేవైఎం తెలంగాణ కార్యవర్గ సభ్యులుగా ఎన్నిక కావడం జరిగింది. ఆయన ముందు ముందు గొప్ప గొప్ప బాధ్యతలు నిర్వర్తించలని మరియు పార్టీలో బలమైన నాయకునిగా ఎదగాలని మనస్ఫూర్తిగా పలువురు విద్యార్థి సంఘాలు, బిజెపి నాయకులు కోరుతున్నారు. బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన అనంతరం గొడ్డటి మధు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగుల పక్షాన, విద్యార్థుల పక్షాన ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెల్ల మహేందర్, బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, సహకరించిన ప్రతి నాయకునికి పేరుపేరునా మధు యాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన కట్టుదిట్టంగా సకాలంలో పూర్తిచేయాలి

**జిల్లా కలెక్టర్ శశాంక**



**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, ఆగస్టు 21 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో కలెక్టర్ శశాంక అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ తో కలిసి ఆర్డీఓలు, మున్సిపల్ కమీషనర్లు, ఇరిగేషన్ అధికారులతో ఎల్ఆర్ఎస్ %-% 2020 సర్వే పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎల్ ఆర్ఎస్ సంబంధించి 2,37,259 దరఖాస్తులు రాగా, అందులో 1,96,154 పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం దరఖాస్తులను పరిశీలించాలన్నారు. వీటిపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపించి సకాలంలో పూర్తిచేయాలన్నారు. %వా=వా% అప్లికేషన్ ప్రక్రియను సరళీకృతం చేయడానికి, క్రమబద్ధీకరించడానికి %జ++% ద్వారా పారదర్శక ఆన్‌లైన్ సాధనం రూపొందించాలన్నారు. ప్రభుత్వ భూములు మొదలైన వాటిలో ప్లాట్లు / లేఅవుట్‌ల క్రమబద్ధీకరణ మార్గదర్శకాలు పైన మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు సమిష్టిగా కార్యచరణ రూపొందించుకోని పని చేయాలన్నారు. ఇప్పటి వరకు జిల్లాలోని 16 మున్సిపలిటీ పరిధిలో 2,38,263 ధరఖాస్తులు వచ్చినవని అన్నారు. వీటిని పరిశీలించడానికి ప్రత్యేక టీములను కేటాయించడం జరిగిందన్నారు. ఆదిబట్ల %-% 14892 (3 టీములు), అమన్గల్ %-% 3561 (2 టీములు), బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ %-% 47789 (4 టీములు), బండ్ల గూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ 7746 (3 టీములు), ఇబ్రాహింపట్నం మున్సిపాలిటీ %-% 16345 (3 టీములు), జల్పల్లి మున్సిపాలిటీ -10892 (3 టీములు), కొత్తూరు మున్సిపాలిటీ -3956 (2 టీములు), మనికొండ మున్సిపాలిటీ %-% 2591 (2 టీములు), మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ %-% 3412 (3 టీములు), నార్సింగ్ మున్సిపాలిటీ %-% 3354 (2 టీములు), పెద్దంబర్ పేట్ మున్సిపాలిటీ -43740 (4 టీములు), షాద్నగర్ మున్సిపాలిటీ %-% 15466 (3 టీములు), శంషాబాద్ మున్సిపాలిటీ %-% 7594 (3 టీములు), శంకర్ పల్లి మున్సిపాలిటీ %-% 4770 (2 టీములు), తుక్కుగూడ మున్సిపాలిటీ %-% 2541 (2 టీములు), తర్క యంజాల్ మున్సిపాలిటీ %-% 49614 (4 టీములు) కేటాయించడం జరిగిందన్నారు. అదే విధంగా మండల వారిగా రెవెన్యూ ఇరిగేషన్ అధికారులతో కూడిన ప్రత్యేక టీములను ఏర్పాటు చేశామని తెలిపారు. అమన్ గల్ %-% 929 (1 టీము), జిల్లెడ్ చౌదరిగూడెము %-% 683 (1 టీము), కడ్తాల్ %-% 3513 (2 టీములు), కేశంపేట్ %-% 10200 (3 టీములు), కొందుర్గు %-% 1805 (2 టీములు), మాడ్గుల్ 708 (1 టీము), తలకొండపల్లి %-% 2323 (2 టీములు), మంచాల్ %-% 54 (1 టీము), యాచారం 4464 (2 టీములు), ఫారుక్ నగర్ 22051 (3 టీము)లు పరిశీలిచబోతున్నా యన్నారు. ఈ సమావేశంలో డిపిఓ సురేష్ మోహన్, ఆర్డీఓలు సూరజ్ కుమార్, అనంత రెడ్డి, వెంకట్ రెడ్డి, సాయిరాం, వేణుమాధవ్, ఇరిగేషన్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**ఆదిభట్ల ఆగస్టు 21 శాసనసభ న్యూస్ ప్రతినిధి:**



ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని మంగల్ పల్లి పటేల్ గూడ గ్రామానికి చెందిన కొత్త వెంకటేష్ గౌడ్ వైద్యం నిమిత్తం ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మ్రరి నిరంజన్ రెడ్డిని సంప్రదించగా తెలంగాణ రాష్ట్ర రోడ్ల, భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో 1,50000/- (ఒక లక్ష యాభై వేల రూపాయల) ఎల్ ఓ సి బుధవారం అందజేశారు.

## కెమికల్ లోడులో గంజాయి స్మగ్లింగ్

**భద్రాద్రి కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల పరిధి మందలపల్లి రాష్ట్రీయ రహదారి వద్ద ఒరిస్సా నుండి నాసిక్ కు తరలిస్తున్న గంజాయి ని పోలీసులు పట్టుకున్నారు. మహారాష్ట్ర నెంబర్ ప్లేట్ తో ఉన్న డిసిఎం వాహనంలో కెమికల్ లోడ్ లో కింద భాగంలో 275 ప్యాకెట్లలో 508 కేజీల గంజాయి ప్యాకెట్ లను ఉంచి స్మగ్లింగ్ చేస్తున్న ముఠాను జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు, దమ్మపేట పోలీసులు సంయుక్తంగా పట్టుకున్నారు. నాసిక్ జిల్లాకు చెందిన 12 మంది వ్యక్తులు ముఠాగా ఏర్పడి ఒడిస్సా నుండి నాసిక్ వరకు ఈ గంజాయి రవాణా చేస్తున్నారని, ఇలా తరలించిన గంజాయి ని పూణే ,ముంబై రాష్ట్రాలకు తరలిస్తున్నట్టు ప్రాథమిక విచారణలో తెలిసిందని, ఈ ముఠాలో ఆరుగురు వ్యక్తులను పట్టుకోగా మరో ఆరుగురు వ్యక్తులు పరారీలో ఉన్నట్టు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తెలిపారు.

## ఆంక్షలు లేని రుణమాఫి అందచేయాలి

**నిజామాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు లేని రుణమాఫీ రైతులకు వెంటనే అందజేయాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ డిమాండ్ చేశారు. ఇందిరమ్మ రాజ్య స్థాపన అంటు తెలంగాణ ప్రజలను నిండా ముంచింది కాంగ్రెస్ పార్టీ అని ఎమ్మెల్యే ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ బీజేపీ విలీనమంటూ ప్రజలను కాంగ్రెస్ తప్పుదోవ పట్టిస్తుందని మండిపడ్డారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ?

## మాల మహానాడు ఆధ్వర్యంలో చింతపల్లిలో భారత్ బంద్ విజయవంతం

**ఎస్సీ ఎస్టీ వర్గీకరణకు వ్యతిరేకంగా భారత్ బంద్**



**చింతపల్లి, అగస్ట్ 21 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ ఉపకులాల వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పునకు వ్యతిరేకంగా సంఘర్ష్ సమితి “రిజర్వేషన్ బచావో” పేరిట భారత్ బంద్?కు పిలుపునిచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా మాల మహానాడు నాయకులు నిరసన చేపట్టారు. ఈ నేపథ్యంలో చింతపల్లి మండలంలో పెట్రోల్ బంకులు, ప్రభుత్వ, ప్రైవేట్? పాఠశాలలు కళాశాలలు, వ్యాపార సముదాయాలు స్వచ్ఛందంగా మూసివేశారు. ఈ సందర్భంగా నల్లవెల్లి సదానందం, బండి కార్తీక్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ తీర్పును సుప్రీం కోర్టు ఉపసంహరించుకోవాలని చింతపల్లి మాల మహానాడు నేతలు డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పు రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధంగా ఉందని మాలమహానాడు తరపున వ్యతి రేకిస్తున్నామన్నారు . ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకి వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో చింతపల్లి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి చౌరస్తాలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేయడం జరిగింది.స్వచ్ఛందంగా బంద్ పాటించినందుకు మాల మహానాడు ఆధ్వర్యంలో నాయకులు ప్రజలందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లవెల్లి కార్తీక్, నల్లవెల్లి సదానందం, బి సైదులు, నల్లవెల్లి సైదులు, పి సురేష్, బి లక్ష్మీకాంత్, మణి, సిహెచ్ ఆనంద్ కుమార్ మాలమహానాడు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## వినోబానగర్ సెరెన్ సర్వీస్ వృద్ధాశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సు






**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 21 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా ఉదయం 9-30 గంటలకు ఇబ్రహీంపట్నం న్యాయ సేవా సంస్థ అధికారి ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి శంకర శ్రీదేవి ఆధ్వర్యంలో స్థానిక వినోభానగర్ లోని సెరెన్ సర్వీస్ వృద్ధాశ్రమంలో బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో రాజ్యాంగం వృద్ధులకు సీనియర్ సిటిజెన్ చట్టం ప్రకారం కల్పించిన హక్కుల గూర్చివివరించారు. ముఖ్యంగా తల్లి తండ్రులను వారి వృద్ధాప్య దశలో పిల్లలు నిర్లక్ష్యం చేస్తూ బాగోగులు పట్టించుకోని సందర్భంలో వారికి న్యాయసేవా సంస్థద్వారా ఉచిత న్యాయం పొందవచ్చని అలాగే పిల్లలకు తల్లి తండ్రులు ఏమైనా ఆస్తులు మార్పిడి చేసి ఉంటే ఆ ఆస్తులు తిరిగి తాము పొందవచ్చని తెలిపారు. ఇందుకుగాను స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి వద్ద పిటిషన్ పెట్టుకోవలసి ఉంటుందని చెప్పారు. అలాగే పిల్లల నుండి నెలవారి భరణం కొరకు స్థానిక కోర్టులోని న్యాయ సేవా అధికారివద్ద అర్జీ పెట్టుకొని పొందవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో ఇబ్రహీంపట్నం న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నరెడ్ల అంజన్ రెడ్డి, వృద్ధాశ్రమం అధ్యక్షులు ఎం. భూపాల్ రెడ్డి, ఆశ్రమ కార్యనిర్వాహకులు నాగేశ్వర్ రావు, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం




**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 21 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** ఇబ్రహీంపట్నం ప్రజాభవన్ లో నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ అనంత రెడ్డి, ఏసీపీ కే పి వి రాజు, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి,వివిధ మున్సిపాలిటీ ల కమీషనర్ లు, ఎమ్మార్వో లు, ఇరిగేషన్, రెవిన్యూ,పంచాయతీ రాజ్ అధికారులు పాల్గొన్నారు.

## కంఠమహేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి

**దైవచింతనతో మానసిక ప్రశాంతత**

**ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి**

**బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



**దేవరకొండ, (చందంపేట) ఆగస్టు 21 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** కంఠమహేశ్వర స్వామి అనుగ్రహం పొందాలని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం చందంపేట మండలం చిత్రయాల గ్రామంలో కంఠమహేశ్వర స్వామి,సూరమాంబ శివనంది,గణపతి సుబ్రమణేశ్వర,ఆంజనేయస్వామి,ధ్వజ మైసమ్మ యల్లమ్మ ధ్వజస్థంభ ఆవిష్కరణ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అయన అన్నారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, బోయపల్లీ శ్రీనివాస్ గౌడ్, జర్పుల లోక్యా నాయక్, రమా వత్ మోహన్ కృష్ణ,బోయపల్లి రాములు గౌడ్, మాజీ సర్పంచులు పొలగోని సత్యనారాయణ గౌడ్,రంగయ్య గౌడ్, కాకునూరు పాపయ్య,వెంకటయ్య గౌడ్, బొడ్డుపల్లీ కృష్ణ,హరిలాల్,గుండె పవన్, తదితరులు ఉన్నారు.


## నేడు అంబేద్కర్ చౌరస్తాలో జరిగే “రైతు ధర్నా” ను విజయవంతం చేయండి

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు చిలకల బుగ్గ రాములు**




**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 21 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు నేడు గురువారం ఉదయం 9.30 గంటలకు ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో జరిగే “ రైతు ధర్నా “లో జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్ల అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి పాల్గొంటారని. ఈ కార్యక్రమానికి టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు , నాయకులు , రైతులు , అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొనవలసిందిగా ఇబ్రహీంపట్నం మండల పార్టీ అధ్యక్షుడు చిలుకల బుగ్గ రాములు కోరారు.

# చింతపల్లి మండల కేంద్రంలో శునకాల స్వైర విహారం


**సంబంధిత అధికారులు ఏం చేస్తున్నట్టు...?**

**కోళ్ల, జంతువుల వ్యర్థాలకు రుచి మరిగి మనుషుల పిక్కలు పీకుతున్నాయి**

**చింతపల్లి, అగస్టు 21 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** చింతపల్లి మండల కేంద్రంలో ఊర కుక్కల సంచారం పెరిగింది. ఏళ్ల తరబడి వీటిని అరికట్టేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి.ప్రజలకు ప్రాణాపాయంగా మారిన కుక్కలను పట్టించి అడవిలోకి తీసుకువెళ్లి వదిలేయడం లేదు ఒకటి రెండు చోట్ల పట్టినా వాటిని తిరిగి పక్క ఊర్లు వదిలేస్తున్నారు. నిబంధనల ప్రకారం కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేస్తున్న దాఖలాలు అసలే లేవు. ముఖ్యంగా పశువులు మేకలు మనుషులపై దాడి చేసి, పిక్కలు పీకుతూ ప్రాణాపాయ స్థితిని కలుగజేస్తున్నాయి. గ్రామ సింహాలు ద్విచక్ర వాహన చోదకుల వెంట పరిగెత్తడంతో భయాందోళన చెందుతున్నారు. మండల కేంద్రంలో అదును చూసి చిన్న పిల్లలను వెంటాడుతూ వారి చేతిలోని ఆహారం, చిరుతిండ్లను లాగేసుకుంటున్నాయి. అవి కూడా అందకుంటే వెంటపడి కరుస్తున్నాయి శునకాల బాధితులు టీకాల కోసం ప్రభుత్వ ఆసుపత్రుల చుట్టూ ప్రదక్షిణ చేయవలసిన పరిస్థితి కూడా కనిపిస్తోందని,చింతపల్లి గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.

కోళ్ల , జంతు వ్యర్థాలకు రుచి మరిగి

ఆదివారం సెలవు దినాల్లో మేకల, గొర్రెల వధ, సోమవారం చింతపల్లిలో సంత జరగడంతో జంతువుల వ్యర్థాలు, కోళ్ల మాంసం వ్యర్థాలు ఊరి బయట పడేస్తున్నారు వీటికి రుచి మరిగిన కుక్కలు మిగతా రోజుల్లో పశువులు, పెంపుడు కోళ్లను వేటాడుతున్నాయి. దీంతోపాటు చిన్నారులను, మనుషులను కూడా వదలడం లేదు. రాత్రి వేళలో కొన్నిచోట్ల ద్విచక్ర వాహనదారులపై అడ్డు తగులుతూ పిక్కలు పీకుతున్నాయి. కొన్ని సందర్భాలలో ద్విచక్ర వాహనాలకు శునకాలు అడ్డుపడి మృత్యువాత పడ్డ సందర్భాలు ఉన్నాయి. పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైనచోట మురికివాడలలో కుక్కల సంఖ్య అధికంగా కనబడుతుంది. వారం రోజులలోనే 20 మందికిపైగా కరిచి గాయపరిచిన తీరు గ్రామంలో నెలకొన్నది.వీరిలో గంట జగదీష్ యాదవ్ ,ఎంట్ల వెంకటయ్య, ఎంట్ల శ్రీను, భోగరాజు అజయ్, వెంకటమ్మ ఇలా అనేకమందిని గాయపరుస్తూ మనుషుల రక్తానికి అలవాటు పడటం జరిగింది .వీటిని అదుపు చేయాలని అనేకసార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోని వైనం నెలకొన్నది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ఎంతోమంది చిన్నారులు కుక్కల దాడిలో మరణించడం ఖాయం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చర్యలు చేపట్టకపోతే గ్రామ ప్రజలతో భారీ ఎత్తున రాస్తారోకో నిర్వహిస్తామని గ్రామ ప్రజలు తెలపడం జరిగింది.

## ఇబ్రహీంపట్నం లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం నియామకం




**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 21 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్, లయన్స్ క్లబ్ అఫ్ ఇబ్రహీంపట్నం, 320%జ%, రాజేష్ రీజియన్, జోన్ -11 వారి 32వ ఇన్స్టాలే షన్ కార్యక్రమం ఇబ్రహీంపట్నం లోని శ్రీకళ కన్వెన్షన్ హాల్ లో జరిగింది. 2024-25 సంవత్సరానికి ప్రెసిడెంట్ గా లయన్ చింతల నర్సింహ్మా, సెక్రటరీగా లయన్ పందుగ బాలరాజ్, కోశాధికారి గా గుంటి భీమ్ రావు ఎన్నికై బుధవారం ప్రమాణ స్వీకారం చేసారు. ఈ కార్యక్రమానికి ఇన్స్టాలషన్ ఆఫీసర్గా, చీఫ్ గెస్ట్ గా లయన్ కళ్లెం కృష్ణారెడ్డి విడిజి 11, మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ గార్లపాటి జితేందర్ కుమార్ హాజరైనారు. వీరిద్దరికీ ప్రస్తుత ప్రెసిడెంట్ లయన్ సిహెచ్ . నర్సింహ్మ, సెక్రటరీ లయన్ పందుగ బాలరాజు 2023-24 ప్రెసిడెంట్ లయన్ ఇందూరి శ్రీనివాస్, సెక్రటరీ లయన్ కె.వి రమేష్ రాజు కలిసి గజ మాల,శాలువా,పగిడి లతో ఘనంగా సన్మానం చేసారు. ఈ కార్యక్రమానికి లయన్ జి. శేఖర్ రెడ్డి డీసీస్, లయన్ రామారావు డిసిటీ, లయన్ రాజేష్ చౌదరి ఆర్.సి, లయన్ ఇ. వెంకట్ రెడ్డి జెడ్.సి, అతిధులుగా హాజరుయినారు. అదేవిదంగా లయన్ కుటుంబ సభ్యులు అందరికి ప్రస్తుత, మాజీ ప్రెసిడెంట్, సెక్రటరీలు కలిసి శాలువాతో సన్మానించి, షీల్డ్ లు అందచేశారు.ఈ కార్యక్రమం మొత్తం ప్రస్తుత ప్రెసిడెంట్ లయన్ చింతల నర్సింహ్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం లయన్స్ క్లబ్ సభ్యులు, వారి కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు పాల్గొని సభను విజయవంతం చేసారు.

## రుణమాఫీ పథకం అమలు కాని రైతు సమస్యల పరిష్కారం పై
# వ్యవసాయ అధికారులతో ప్రత్యేక చర్యలు



**హుస్నాబాద్ :** రుణమాఫీ పై రైతులకు ఇబ్బందులు లేకుండా అధికారులు వ్యవహరించాలి రుణమాఫీ పై వ్యవసాయ శాఖ అధికారులకు పోన్ సంభాషణలో మంత్రి తుమ్మల దిశా నిర్దేశం. కేంద్ర, రాష్ట్ర వ్యవసాయ అనుబంధ పథకాల పై రైతు వేదికల ద్వారా అవగాహన కల్పించాలి. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో రైతులకు రుణమాఫీ పథకం అమలు కానీ సమస్య పరిష్కారానికి అధికారులు పిర్యాదులు తీసుకోవాలని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. హుస్నాబాద్ క్యాంప్ కార్యాలయంలో నియోజక వర్గ వ్యవసాయ అధికారులు ఏవో, ఏఈవో, హార్టికల్చరల్ ఆఫీసర్ల తో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. తమ ప్రభుత్వం ఇప్పటికే మూడు దశల్లో లక్ష ,లక్షా 50 వేలు,2 లక్షల వరకు రైతు రుణమాఫీ పూర్తి చేశామని తెలిపారు. ఒక హుస్నాబాద్ నియోజకవర్గంలోనే 34,886 మంది రైతులకు రూ 269.6 కోట్ల రూపాయలు విడుదలయ్యాయన్నారు. రుణమాఫీ పై రైతుల ఆందోళనలు నివృత్తి చేయాలని, వారి సమస్యల పరిష్కారానికి అవగాహన కల్పించాలనీ సూచించారు. రుణమాఫీ పూర్తి అయిన రైతులు లబ్దిదారులతో సానుకూల దృక్పథం వచ్చేలా సమావేశాలు ఏర్పాటు చేయాలని గతంలో దేశంలో ఎక్కడ లేని విధంగా ఇంత పెద్ద ఎత్తున రైతు రుణమాఫీ చేసిందనే విషయాన్ని ప్రజల్లో తెలియజేయాలని సూచించారు. రైతులు ఎలాంటి పిర్యాదులు తెచ్చిన వ్యవసాయ అధికారులు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు రుణమాఫీ విషయంలో బ్యాంక్ అధికారులతో ఇబ్బందులు తలెత్తితే అధికారులు సమన్వయం చేసుకొని రైతులకు సహాయకంగా ఉండాలని ఆదేశించారు. వ్యవసాయ అనుబంధ రంగాల పథకాల పై ప్రతి రైతు వేదిక ఆధారంగా వ్యవసాయ, ఉద్యాన వన, సేరికల్చర్ అధికారులు సమన్వయం చేసుకొని రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ కు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం ఇచ్చిన 209 జీవో ను ప్రజల్లోకి తీసుకెళ్లాలనీ కాలువల నిర్మాణం పూర్తి కావడానికి 431.50 కోట్లు విడుదల చేసిందనే అంశాన్ని గ్రామాల్లో రైతుల దృష్టికి తీసుకుపోవాలని తెలిపారు. వచ్చే సీజన్ లోపు గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల ద్వారా నీళ్ళు అందిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

రుణమాఫీ కానీ రైతులు ముఖ్యమంగా 2018 డిసెంబర్ 12 కంటే ముందు తీసుకున్న వారు ,2023 డిసెంబర్ 9 తరువాత తీసుకున్న వారికి వర్తించదన్నారు. దీనిని గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. 2 లక్షల పైన రుణం ఉన్న వారే అధికంగా ఉన్నారని వారి విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై త్వరలోనే నియమ నిబంధనలు రానున్నాయన్నారు. ప్రతి మహిళా మహిళా సంఘాల్లో భాగస్వామ్యం ఉండాలని కోరారు.త్వరలోనే వారితో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. మాది వ్యవసాయ కుటుంబం అని రైతులకు ఏ ఇబ్బందులూ ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు. రేషన్ కార్డులు లేకుండా రుణమాఫీ కానీ వారి సమస్యలు అధికంగా వస్తున్నాయని అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ అధికారులతో పోన్ సంభాషణ లో మాట్లాడారు. రుణమాఫీ కి సంబంధించి వస్తున్న సమస్యల పై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రైతు రుణమాఫీ విషయంలో ఏదైనా సమస్య వస్తె ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. సమావేశం అనంతరం వ్యవసాయ అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ సత్కరించారు.సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ బోలిషెట్టి శివయ్య , ఏవోలు, ఏఈవోలు ,హార్టికల్చర్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ అధికారులకే చుక్కలు చూపించిన స్వార్తి రెడ్డి

**హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లా మణికొండ జల మండలి మేనేజర్ స్వార్తి రెడ్డి ఏసీబీ అధికారులకు చుక్కలు చూపించారు. కొత్త నల్లా కనెక్షన్ కోసం రూ. 30 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ ఈమెను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. అయితే విచారణ కోసం తాను ఉంటున్న ఇల్లు అడ్రస్ చెప్పకుండా రెండు గంటల పాటు ఏసీబీ అధికారులను తప్పుదోవపట్టించారు స్వార్తి రెడ్డి. చివరకు సరైన అడ్రస్ చెప్పడంతో పుప్పాల గూడలో ఆమె ఇంట్లో అవినీతి నిరోధక శాఖ అధికారుల సోదాలు చేస్తున్నారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సివరేజ్ బోర్డు డివిజన్-18 మణికొండ మేనేజర్గా స్వార్తిరెడ్డి విధులు నిర్వహిస్తున్నారు. అయితే మణికొండ మున్సిపాలిటీ నెక్నాంపూర్ వెంకటేశ్వర కాలనీకి చెందిన బొమ్మ ఉపేంద్రనాథ్‌రెడ్డి కొత్తగా నిర్మించుకున్న భవనానికి కొత్త నీటి కనెక్షన్‌లు తీసుకునేందుకు అధికారులను కలిశాడు. ఈ క్రమంలో నీటి కనెక్షన్ కోసం స్వార్తి రెడ్డి రూ. 30 వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. మేనేజర్ స్వార్తిరెడ్డి, అవుట్ సోర్సింగ్ ఉద్యోగి రూ. 30 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు.

## బ్లూ కోల్ట్స్ సిబ్బందికి నూతన టాబ్స్ అందజేసిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ



**సిద్దిపేట :** డయల్ 100 కాల్స్ కి తక్షణమే స్పందించి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకోవాలి. ప్రజల ధనమాన ప్రాణ రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించాలి. డయల్ 100 రాగానే ఎలాంటి అలసత్వం వహించకుండా వెంటనే సంఘటన స్థలానికి చేరుకోవాలి పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ ఈ సందర్భంగా మాట్లాడుతూ. రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్ పెట్రోల్ కార్ నిరంతరం గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని, ప్రజల ధన మాన ప్రాణ రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించాలని సూచించారు. డయల్ 100 కాల్ ద్వారా ప్రజలు పోలీస్ స్టేషన్కు రాకుండా వారు ఉన్న ప్రదేశానికి పోలీసులు సేవలందించే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసుల సేవలు తప్పనిసరిగా అవసరం అనుకున్నప్పుడు మాత్రమే ఆపద సమయాలలో డయల్ 100 కు కాల్ చేసి సేవలు వినియోగించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ మల్లేశం గౌడ్, ఐటీ కోర్ ఎస్ఐ నరేందర్ రెడ్డి, మరియు బ్లూ కోర్ట్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ కల్లు ఘటనలో ఒకరి మృతి

**వికారాబాద్ :** వికారాబాద్ మండలం పీరంపల్లిలో విషాదం చోటు చేసుకుంది. మంగళవారం కల్తీ కల్లు తాగి అస్వస్థతకు గురయిన వారిలో ఓ వ్యక్తి చికిత్స పొందుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించారు. దుర్గయ్య అనే వ్యక్తి కల్తీ కల్లు తాగి అస్వస్థతకు గురయ్యారు. వాంతులు.. విరోచనాలు కావడంతో వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్సలు పోందుతున్న దుర్గయ్య మృతి చెందారు. దీంతో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.

మంగళవారం అస్వస్థతకు గురైన మిగతా వారందరూ ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్సలు తీసుకొని బాగానే ఉన్నప్పటికీ దుర్గయ్య మృతితో అస్వస్థతకు గురైన వారిలో సైతం ఆందోళన మొదలైంది.


## మూడేళ్ల చిన్నారిపై అత్యాచారం నిందితుడు 24 గంటలలోపు అరెస్టు



**సిద్దిపేట :** మూడేళ్ల చిన్నారిపై ఆత్యాచారానికి ఒడిగడ్డ నిందితుడిని సిద్దిపేట త్రీ టౌన్ పోలీసులు ఒక రోజులోనే అరెస్టు చేసారు. త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ కేసు వివరాలు తెలియపరుస్తూ. సిద్దిపేట పట్టణం మైత్రివనం నందు నిర్మిస్తున్న గో గ్రీన్ అపార్ట్మెంట్ నందు నేపాల్ కు చెందిన వ్యక్తి వాచ్ మెన్ గా పని చేస్తూ తన భార్య, మనవరాలితో కొడుకు కూతురు, నివాసం ఉంటున్నాడు. 19.8.2024 న అదే అపార్ట్మెంట్ నందు పెయింటింగ్ పని చేయుచున్న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం గోరఖ్ పూర్ జిల్లా రసూల్ పురా గ్రామనికి చెందిన అజయ్, అనే వ్యక్తి, వాచ్ మెన్ యొక్క 3 సంవత్సరాల వయస్సు గల మనుమరాలిని అడిస్తానని చెప్పి తన రూంలోకి తీసుకపోయి అత్యాచారం చేసాడు. పాప ఏడుస్తుండడంతో వాచ్ మెన్ వెళ్ళి చూసి మనవరాలిని ఎత్తుకొని వెంటనే పోలీసులకు సమాచారం అందించగా త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లి పూర్తి విచారణ జరిపి పాపను సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరిగింది. సంఘటన విషయంలో కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించి కేసు పరిశోధనలో భాగంగా పై నిందితున్ని మంగళవారం 4 పొన్నాల బ్రిడ్జ్ వద్ద ఏదైన వాహనం ఎక్కడానికి నిందితుడు నిలబడి ఉండగా పట్టుకున్నారు. చికిత్స పొందుతున్న పాప ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది.

## అఖిల భారత యాదవ మహాసభ యూత్ కార్యవర్గం

**పెద్దపల్లి :** అఖిల భారత యాదవ మహాసభ యువత జిల్లా, నియోజకవర్గ, మండల, స్థాయి కమిటీలను ఎన్నిక చేసినట్లు అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు అట్ల సాగర్ యాదవ్ తెలిపారు. యువత జిల్లా ప్రధాన కార్యదర్శిగా మల్లెత్తుల నాగరాజు యాదవ్, జిల్లా ఉపాధ్యక్షునిగా చిట్టవెన వినీత్ యాదవ్, పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షులుగా నర్ల సాయి కృష్ణ యాదవ్, పెద్దపల్లి మండలం యూత్ అధ్యక్షుడిగా భక్తుల లింగయ్య యాదవ్, ఉపాధ్యక్షుడిగా రేచవేన సురేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా చెలుకల వెంకటేష్ యాదవ్, పట్టణ అధ్యక్షునిగా వేల్పుల చంద్ర కుమార్ యాదవులను నియామకం చేసినట్లు సాగర్ తెలిపారు. ఈ మేరకు బుధవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నికైన వారికి నియామక పత్రాలను అందజేశారు.




# ఇద్దరు మిత్రుల పండగ పోటీ మరోసారి?

చిరంజీవి, బాలకృష్ణల మధ్య బాక్సాఫీస్ పరంగా ఎలాంటి పోటీ ఉన్నప్పటికీ ఇద్దరికి మంచి స్నేహం ఉందన్న విషయం ఇండస్ట్రీ జనాలకు బాగా తెలుసు. గతంలో గౌతమీపుత్ర శాతకర్ణి ప్రమోషన్లలో ఖైదీ నెంబర్ 150 పోటీ గురించి మాట్లాడుతూ తనకు పరిశ్రమలో ఉన్న ఫ్రెండ్స్ లో చిరు ముందు వరసలో ఉంటారని, ఆయనతో చాలా విషయాలు షేర్ చేసుకుంటానని బాలయ్య అన్నారు.లాంచ్ ఈవెంట్ కు మెగాస్టార్ గెస్టుగా వచ్చారు. అయితే సంక్రాంతికి జరిగే వీళిద్దరి క్లాష్ జరిగితే అభిమానులలో విపరీతమైన ఎగ్జైట్ మెంట్ వచ్చేస్తుంది. ఎవరిది పై చేయి అవుతుందనే దాని మీద రకరకాల డిబేట్లు పెట్టుకుంటారు. మరోసారి ఈ యుద్ధాన్ని చూసే అవకాశం దక్కబోతోంది. విశ్వంభర జనవరి 10 విడుదల చేయబోతున్నట్టు యువి సంస్థ షూటింగ్ మొదలైన టైంలోనే చెప్పేసింది. దానికి అనుగుణంగానే వేగంగా చిత్రీకరణ చేసి చివరి దశకు వచ్చేశారు. వాయిదా పడే ఛాన్స్ ఒక్క శాతం కూడా లేదని మెగా వర్గాలు నొక్కి వక్కాణిస్తున్నాయి. దర్శకుడు వశిష్ట మేకింగ్ నెక్స్ట్ లెవెల్ లో ఉందని ఊరిస్తున్నారు. బాబీ డైరెక్షన్ లో సితార సంస్థ రూపొందిస్తున్న మాస్ ఎంటర్ టైనర్ ఎన్బికె 109 సైతం జనవరి రేసులోనే పాల్గొనబోతోంది. గత ఏడాది వాల్తేరు వీరయ్య, వీరసింహారెడ్డిలకు ఇద్దరూ తలపడి హిట్లు కొట్టిన సంగతి తెలిసిందే. గతంలో ఎన్నోసార్లు ఈ పోటీ జరిగింది కానీ ప్రజారాజ్యం కోసం బ్రేక్ తీసుకుని తిరిగి చిరంజీవి కంబ్యాక్ ఇచ్చాక బాలయ్యతో పోటీ పడింది రెండు సార్లే. ఇద్దరూ గెలిచారు.ఇప్పుడు మూడోసారి రిపీట్ కావాలన్నది ఫ్యాన్స్ కోరిక.

# పోర్ట్ సిటీలో రజినీకాంత్ కూలీ షూట్..

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. తలైవా టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి కూలీ కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నాడు. తలైవా 171 గా వస్తోన్న కూలీ టైటిల్ టీజర్ ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. బంగారంతో డిజైన్ చేసిన ఆయుధాలు, వాచ్ ఛైన్లతో సూపర్ స్టార్ చేస్తున్న స్టైలిష్ ఫైట్ సన్నివేశాలు సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. తాజా టాక్ ప్రకారం కూలీ మూడో షెడ్యూల్ ఏపీలో షురూ కానుంది. వైజాగ్‌లో మంగళవారం షురూ అయినట్టు ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. బీచ్ సిటీలో సుమారు 40 రోజులపాటు చిత్రీకరణ కొనసాగించనున్నారట. రజినీకాంత్, శృతిహాసన్‌తోపాటు పలువురు నటీనటులు ఈ షెడ్యూల్‌లో పాల్గొంటున్నట్టు ఇన్‌సైడ్ టాక్. గోల్డ్ అక్రమ రవాణా నేపథ్యంలో సాగే ఈ సినిమా షూట్ కోసం వైజాగ్ తీర ప్రాంతం, ఐకానిక్ ఫిషింగ్ హార్బర్ సరైన లొకేషన్ అని ఈ వార్త చదివన సినీ జనాలు అభిప్రాయపడుతున్నారు. గోల్డ్ అక్రమ రవాణా నేపథ్యంలో సినిమా సాగనున్నట్టు టీజర్‌తో క్లారిటీ ఇచ్చేశాడు లోకేశ్ కనగరాజ్. జల్లికట్టు, విక్రమ్, సర్కార్ చిత్రాలకు పనిచేసిన పాపులర్ సినిమాటోగ్రాఫర్ ఈ చిత్రానికి పనిచేస్తున్నాడు. ఈ చిత్రంలో పాపులర్ నటుడు సత్యరాజ్ రజినీకాంత్ స్నేహితుడిగా కనిపించబోతున్నాడు. ఈ చిత్రంలో రజినీకాంత్ స్మగ్లర్‌గా కనిపించబోతుండగా.. లోకేశ్ కనగరాజ్ ముందుగా చెప్పినట్టుగానే తలైవా విలనిజాన్ని ఎలివేట్ చేయబోతున్నాడని టీజర్ ద్వారా అర్థమవుతోంది. ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ తెరకెక్కిస్తున్నారు. మహేంద్రన్ కీ రోల్ చేస్తున్నాడు.




VIVEK KUCHIBHOTLA





# స్టార్లు కాదు.. కంటెంటే కింగ్


ఇండిపెండెన్స్ డే వీకెండ్లో మాస్ సినిమాలు మోతెక్కించేస్తాయిని అంతా అనుకున్నారు. ప్రేక్షకుల దృష్టి కూడా ప్రధానంగా మిస్టర్ బచ్చన్, డబుల్ ఇస్మార్ట్ మూవీస్ మీదే నిలిచింది.ఇవి రెండూ బాక్సాఫీస్‌ను ఊపేస్తాయని అనుకున్నారు. కానీ చిన్న సినిమా ఆయ్ ఊపిన ఊపుకి ఇవి కొట్టుకు పోయే పరిస్థితి నెలకొంది.ముందేమో ఇలాంటి క్రేజీ సినిమాల మధ్య ఆయ్ అనే చిన్న సినిమా పోటీకి వెళ్లడం అవసరమా అన్నప్రశ్న తలెత్తింది. పెద్ద సినిమాల మధ్య ఇది నలిగిపోతుందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. కానీ తీరా చూస్తే నెగెటివ్ టాక్ తెచ్చుకున్న మిస్టర్ బచ్చన్, డబుల్ ఇస్మార్ట్ ఆరంభ మెరుపులతో సరిపెట్టాయి. వీకెండ్లోనే వీటికి ప్రేక్షకులు తగ్గిపోయారు. మరోవైపు ఆయ్ షో షోకూ ప్రేక్షకాదరణ పెంచుకుంటూ పోయింది. ముందు పరిమిత థియేటర్లలో ఈ చిత్రాన్ని రిలీజ్ చేయగా.. తర్వాత స్క్రీన్లు, షోలు పెరిగాయి. వీక్ డేస్‌లో కూడా మంచి ఆక్యుపెన్సీలతో నడుస్తోంది ఆయ్ మూవీ.ఆయ్ మాత్రమే కాదు.. ముందు వారంలో రిలీజైన కమిటీ కుర్రోళ్లు కూడా ఇంకా బాగా ఆడుతోంది. ఈ సినిమాకు మంచి టాక్ వచ్చింది. వసూళ్లు కూడా క్రమంగా పెరుగుతూ వెళ్లాయి. ఈ రెండు చిత్రాల్లోనూ స్టార్ హీరోలు లేరు. విడుదలకు ముందు వీటికి పెద్దగా బజ్ లేదు. కేవలం కంటెంట్‌తో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించాయి. పేరున్న నటీనటులు లేకున్నా..కొత్త, పెద్దగా పేరు లేని నటీనటులు, సాంకేతిక నిపుణులే ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఆడియన్స్ కూడా స్టార్లున్నారా అని చూడకుండా కంటెంట్ చూసి ఈ సినిమాలను ప్రోత్సహించారు. టాక్ తెలుసుకుని ఈ సినిమాలు ఆడుతున్న థియేటర్లకు కదిలారు.



# రెడీగా వుండండి!

ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం పుష్ప-2 క్రియేటివ్ దర్శకుడు సుకుమార్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం ఇంతకు ముందు ఇదే కలయికలో రూపొందిన పుష్ప దిరైజ్‌కు సీక్వెల్.. పుష్పరాజ్‌గా మొదటిపార్ట్‌తో అల్లు అర్జున్ తన నటనతో, సుకుమార్ తన టేకింగ్‌తో ఎంతటి సన్సేషన్ సృష్టించారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, యలమంచి రవిశంకర్‌లు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో వున్న ఈ చిత్రం నుంచి ఇప్పటి వరకు వచ్చిన రెండు సాంగ్స్ చార్ట్‌బస్టర్స్‌గా నిలిచాయి. అంతేకాదు ఈ సినిమా నుంచి వదిలిన ప్రతి ప్రమోషనల్ కంటెంట్‌కు కూడా అనూహ్య స్పందన వచ్చింది. మొదటగా ఈ చిత్రాన్ని ఆగస్టు 15న విడుదల చేద్దామనుకున్నారు. అయితే చిత్రీకరణ బ్యాలెన్స్, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ పెండింగ్‌గా వుండటంతో డిసెంబర్ 6కు చిత్ర విడుదలను వాయిదా వేశారు. ఇక అప్పటి నుంచి ఈ చిత్రంపై పలు రూమర్స్ వస్తున్నాయి, అల్లు అర్జున్, సుకుమార్‌ల మధ్య గొడవలు, ఈ సినిమా మళ్లీ వాయిదా వేస్తారు. సమ్మర్‌కు రిలీజ్ చేశారు. ఇలా రకరకలా ఊహాగానలు ఈ చిత్రంపై వున్నాయి.

# బహు దూరంలో బచ్చన్ లక్ష్యం



బయట కంటే సోషల్ మీడియాలో ఎక్కువ నానుతూ హీరో రవితేజ కన్నా హరీష్ శంకరే ఎక్కువ హైలైట్ అయిన మిస్టర్ బచ్చన్ బాక్సాఫీస్ వద్ద ఎదురీదుతోంది. పలు మార్గాల్లో ఇది యావరేజ్ కన్నా మెరుగ్గా ఆడుతోందని దర్శకుడు చెప్పే ప్రయత్నం చేస్తున్నప్పటికీ అవి ప్రేక్షకులకు రీచ్ కావడం లేదు.మీమర్స్ తో మీటింగ్ సైతం వీడియోల రూపంలో కాలక్షేపానికి పనికొచ్చింది తప్పించి కలెక్షన్లు పెంచడానికి ఉపయోగపడలేదు. ఇంకోవైపు నిర్మాణ సంస్థ పరిస్థితి అర్థమైపోయి మౌనంగా ఉంది. ప్రత్యేకంగా సక్సెస్ మీట్లు, సెలబ్రేషన్లు ఏవీ చేయకుండా ప్రాక్టికల్ గా ఆలోచిస్తోంది.ట్రేడ్ టాక్ ప్రకారం మిస్టర్ బచ్చన్ ఇప్పటిదాకా రాబట్టింది కొంచెం అటుఇటుగా పదమూడు కోట్ల గ్రాసేనట. షేర్ గా చూసుకుంటే ఒక ఎనిమిది కోట్ల దాకా తేలుతుంది. బ్రేక్ ఈవెన్ చేరుకోవాలంటే ఇంకో ఇరవై కోట్లకు పైగానే షేర్ రాబట్టాలట. అధికారికంగా చెప్పలేదు కానీ ఇండస్ట్రీ వర్గాల్లో ఈ న్యూస్ అయితే ఉంది. ఎలా చూసుకున్నా ఇది సాధ్యమయ్యే పని కాదు. రెండో వారంలో పికప్ అవుతుందన్న సూచనలు తగ్గుతున్నాయి. పదమూడు నిముషాలు ట్రిమ్ చేసి వేగం పెంచినప్పటికీ అది జనాన్ని రప్పించేందుకు సరిపోవడం లేదు. ఇంకోవైపు ఆయ్, స్త్రీ 2 దూసుకుపోతున్నాయి. అటు రవితేజ చూస్తే సితార సంస్థ భాను భోగవరపు దర్శకత్వంలో నిర్మిస్తున్న సినిమాలో బిజీ అయిపోయాడు. 2025 సంక్రాంతి విడుదల కాబట్టి వేగంగా పనులు జరుగుతున్నాయి. మిస్టర్ బచ్చన్ కొచ్చిన స్పందన తెలిసింది కనక ఎక్కువ దాని గురించి ఆలోచించే ఉద్దేశంలో లేదని సన్నిహితుల మాట.